@vaartanews @mvnewstv www.mivaartanews.com
TGBIL/25/A0512
మీ వార్త
AP EDITION
ప్రతి అక్షరం... ప్రజల కోసం
విజయవాడ
శుక్రవారం 30 అక్టోబర్ 2026
సంపుటి : 2
సంచిక : 260
పేజీలు : 8 వెల : 5/-

మీ వార్త
విలేకరులు కావలెను
ఈ క్రింది నెంబర్లకు వాట్సప్ ద్వారా తమ వివరాలు పంపగలరు
96763 94932

తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న మీ వార్తన్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రికకు విలేకరులు కావలెను
ఆసక్తి అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు,
నియోజకవర్గాల వారీగా ఆర్‌సీ ఇంచార్జీలు,
మండలాల వారీగా విలేకరులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం ఉంటుంది

SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL



పోలీసుల లాఠీలకు భయపడొద్దు

- నవంబర్1న ర్యాలీకి తరలిరండి
- ప్రజలకు రాహుల్ గాంధీ పిలుపు
- ఇండీ కూటమి నవంబర్ 1న తలపెట్టిన చలో దిల్లీ ర్యాలీలో ప్రతిఒక్కరూ పాల్గొనాలి
- తమ కుతంత్రాలను ప్రయోగించే దమ్ము బీజేపీకి లేదు
- దేశాన్ని కాపాడుకోవడానికి కలిసికట్టుగా నడుద్దాం



డిజిటల్ మోసాలకు బ్యాంకులే నష్టపరిహారం చెల్లించేలా జవాబుదారీగా చేయాలి

- బ్యాంకులే నష్టపరిహారం చెల్లించాలి
- అసాధారణ లావాదేవీలపై నిఘా
- తగ్గిన డిజిటల్ అరెస్ట్ కేసులు
- విద్యావంతులూ మోసపోతున్నారు
- డిజిటల్ అరెస్టులపై సీజేఐ ఆగ్రహం

పరిశ్రమలకు భారీ ప్రోత్సాహకాలు

- మంత్రివర్గం కీలక నిర్ణయాలు
- 48 అజెండా అంశాలకు ఆమోదం
- అమరావతి నిర్మాణానికి రూ.1,925 కోట్ల పనులు
- డేటా సెంటర్, సెమీకండక్టర్ ప్రాజెక్టులకు గ్రీన్‌సిగ్నల్
- భారీ పెట్టుబడులకు భూకేటాయింపులు
- క్వాంటమ్ వ్యాలీలో హార్డ్‌వేర్ తయారీ పార్కు
- సాగునీటి ప్రాజెక్టులకు రూ.698.90 కోట్లు
- బయోగ్యాస్, పవన విద్యుత్ ప్రాజెక్టులకు ఊతం
- రక్షణ పరిశ్రమల మౌలిక సదుపాయాలకు ఆమోదం
- పర్యాటక రంగంలో పెట్టుబడులకు ప్రోత్సాహకాలు



అమరావతి

పెట్టుబడులకు గ్రీన్ సిగ్నల్, పరిశ్రమలకు ఫుల్ జోష్ అమరావతి నిర్మాణానికి మరింత ఊపు, రాష్ట్ర అభివృద్ధికి ఊతం ఇచ్చేలా రాష్ట్ర మంత్రివర్గం కీలక నిర్ణయాలు తీసుకుంది. భారీ పారిశ్రామిక ప్రాజెక్టుల నుంచి సెమీకండక్టర్ తయారీ వరకు సాగునీటి పనుల నుంచి స్వచ్ఛ ఇంధనం వరకు పలు రంగాలకు సంబంధించిన ప్రతిపాదనలకు పచ్చజెండా ఊపింది. భూకేటాయింపులు, పెట్టుబడుల ప్రోత్సాహకాలు, మౌలిక సదుపాయాల విస్తరణతో రాష్ట్రంలో పారిశ్రామిక, ఆర్థిక కార్యకలాపాలకు ఊతమిచ్చే నిర్ణయాలు తీసుకుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన వర్చువల్‌గా జరిగిన మంత్రివర్గ సమావేశంలో 48 అజెండా అంశాలకు ఆమోదం తెలిపింది. ఈ భేటీలో రాజధాని నిర్మాణానికి - మిగతా 3లో



తుపాను బాధితులకు అండగా నిలవండి

- పార్టీ శ్రేణులకు జగన్ పిలుపు
- ప్రభుత్వ సహాయక చర్యలు పూర్తిగా విఫలమయ్యాయని జగన్ విమర్శ
- టీడీపీ నేతలు బియ్యం మాఫియాను ప్రోత్సహిస్తున్నారని ఆరోపణ
- సోనా మసూరి బియ్యం ధర కేజీ రూ.90 దాటిందని వ్యాఖ్య

అమరావతి


అర్నబ్ తుపాను బాధిత ప్రాంతాల్లో ప్రజలకు అండగా నిలవాలని వైసీపీ అధినేత జగన్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో సహాయక చర్యలు విఫలమయ్యాయని విమర్శించారు. అధికార పార్టీ నేతలు 'బియ్యం మాఫియా'ను ప్రోత్సహిస్తూ కృత్రిమ కొరత సృష్టిస్తున్నారని ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి జిల్లా అధ్యక్షులు, రీజనల్ కో-ఆర్డినేటర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. - మిగతా 3లో



మహువా మొయిత్రా పిటిషన్ కొట్టివేత

- సెబీకి ఆదేశాలు ఇవ్వలేమన్న సుప్రీం
- కొత్త నియంత్రణ విధానం సృష్టించలేం
- పెట్టుబడిదారుల వివరాలపై వాదనలు
- పారదర్శకతపై పిటిషనర్ ఆందోళన


ఎరుపెక్కిన ఆకాశం..



- ఛత్తీస్‌గఢ్‌లో పలుచోట్ల రక్తవర్ణంలోకి మారిన ఆకాశం
- అర్నబ్ తుపాను ప్రభావంతోనే ఈ పరిస్థితి అని నిపుణుల అంచనా
- 'స్ట్రేంజర్ థింగ్స్' సిరీస్‌తో పోలుస్తూ నెటిజన్ల వైరల్ పోస్టులు
- ఇనుము అధికంగా ఉండే ధూళి కణాలే దీనికి కారణమని వెల్లడి
- ఏపీ తీరాన్ని తాకిన అర్నబ్ తుపాను తీవ్ర నష్టాన్ని మిగిల్చిన వైనం

మార్చి నాటికి భారత్‌లో ఎండలతో 55 వేల మరణాల ముప్పు?

- ఎల్‌నినోపై కొత్త అంచనా!
- మార్చిలోనే ఎక్కువ మరణాలు సంభవించే అవకాశం ఉందని వెల్లడి
- ప్రపంచవ్యాప్తంగా 3.73 లక్షల మరణాల అంచనా
- నైజీరియాలో 56 వేల మరణాల ప్రమాదం ఉందన్న క్లైమేట్ ఇంపాక్ట్ ల్యాబ్
- ఎల్‌నినో ప్రభావం 2027 ప్రారంభం వరకు కొనసాగే అవకాశం





ఉత్తరాంధ్ర జిల్లాలను అతలాకుతలం చేసిన అర్నబ్ తుపాను

- జలదిగ్బంధంలో పలు గ్రామాలు
- అర్నబ్ తుపాను ఉత్తరాంధ్ర జిల్లాలను అతలాకుతలం
- శ్రీకాకుళం, అల్లూరి జిల్లాలో తీవ్ర నష్టాన్ని మిగిల్చింది
- నాగావళి, వంశధార ఉప్పొంగడంతో శ్రీకాకుళం జిల్లాలో అనేక గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి

భయం వద్దు.. ఆదుకుంటాం!

- తుపాన్ బాధితులకు సీఎం చంద్రబాబు భరోసా
- ప్రాథమిక అంచనా ప్రకారం రూ.4,600 కోట్ల నష్టం
- కొబ్బరి, ఆయిల్‌పామ్ చెట్టుకు రూ.1,500 పరిహారం
- బాధిత కుటుంబాలకు 25 కిలోల బియ్యం, నిత్యావసర సరుకులు
- విద్యుత్ పునరుద్ధరణకు అదనపు సిబ్బంది
- నష్టాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించిన ముఖ్యమంత్రి



అమరావతి:

అర్నబ్ తుపాన్ ప్రభావంతో నష్టపోయిన ప్రజలను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భరోసా ఇచ్చారు. తుపాన్ కారణంగా ప్రాథమిక అంచనా ప్రకారం రాష్ట్రంలో సుమారు రూ.4,600 కోట్ల నష్టం వాటిల్లినట్లు వెల్లడించారు. బాధితులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, నష్టాన్ని అంచనా వేసి సహాయక చర్యలను - మిగతా 3లో



రబీ సాగుపై ఎల్‌నినో పంజా

- దేశవ్యాప్తంగా 59 శాతం పడిపోయిన గోధుమల సాగు
- ఆందోళనలో రైతులు!
- ఎల్‌నినో ఎఫెక్ట్ రబీ పంటల సాగుపైనా పడింది
- దేశంలో ఈ రబీ పంటల సాగు విస్తీర్ణం 28.26 లక్షల హెక్టార్ల నుంచి 18.02 లక్షల హెక్టార్లకు తగ్గింది



బంగాళాఖాతంలో కొత్త అల్పపీడనం

- అర్నబ్ తుపాను ప్రభావం నుంచి కోలుకోకముందే మరో ముప్పు
- దక్షిణ అండమాన్ సముద్రంలో కొత్త అల్పపీడనం
- రానున్న 48 గంటల్లో వాయుగుండంగా మారే అవకాశం
- నవంబర్ 2, 3 తేదీల్లో ఉత్తర, దక్షిణ కోస్తాంధ్రలో భారీ వర్షాలు
- కొత్త హెచ్చరికతో రైతులు, తీరప్రాంత ప్రజల్లో ఆందోళన

ఎరుపెక్కిన ఆకాశం..

ఛత్తీస్‌గఢ్‌లోని పలు ప్రాంతాల్లో ఆకాశం అకస్మాత్తుగా రక్తవర్ణంలోకి మారడం తీవ్ర కలకలం రేపింది. దంతెవాడ, కిరండోల్ వంటి ప్రదేశాల్లో నింగి ఎర్రగా మారిన దృశ్యాలు ఇప్పుడు ఇంటర్నెట్‌లో వైరల్ అవుతున్నాయి. అర్నబ్ తుపాను కారణంగానే వాతావరణంలో ఈ వింత మార్పు చోటుచేసుకుందని స్థానికులు, నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. అయితే, ఆకాశం ఎర్రగా మారడానికి, తుపానుకు మధ్య ఉన్న సంబంధంపై అధికారికంగా ఎటువంటి ధ్రువీకరణ లేదు.తుపాను సమయంలో బలమైన గాలులు వీచినప్పుడు భారీ మొత్తంలో ధూళి, ఇసుక, ముఖ్యంగా ఇనుము అధికంగా ఉండే ఎర్రమట్టి గాలిలోకి లేస్తాయని నిపుణులు విశ్లేషిస్తున్నారు. 'న్యూయార్క్ టైమ్స్' కథనం ప్రకారం.. ఈ ధూళి కణాలు వాతావరణంలోని పైపొరల్లోకి చేరడం వల్ల ఆకాశం అసాధారణంగా ఎర్రటి రంగులో కనిపిస్తుంది. అర్నబ్ తుపాను విషయంలోనూ ఇదే జరిగి ఉండవచ్చని భావిస్తున్నారు. ఈ భయానక దృశ్యాలు సోషల్ మీడియాలో



సృజనాత్మక చర్చకు దారితీశాయి. ప్రముఖ నెట్‌ఫ్లిక్స్ సిరీస్ 'స్ట్రేంజర్ థింగ్స్'లోని 'అప్‌సైడ్ డౌన్' ప్రపంచాన్ని గుర్తుచేస్తోందని ఒక యూజర్ కామెంట్ చేయగా, 'వెక్‌నా వస్తున్నాడు' అంటూ మరో యూజర్ పోస్ట్ చేశారు. మరికొందరు దీన్ని 'ఈవిల్ డెడ్' సినిమా సెట్‌తో పోల్చారు. అయితే, కొందరు మాత్రం ఇది ప్రమాదకరమైన సంకేతం కావచ్చని, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు.

ఇలాంటి ఘటనే ఈ ఏడాది మే నెలలో ఆస్ట్రేలియాలోనూ చోటుచేసుకుంది. 'నరెల్లే' తుపాను పశ్చిమ ఆస్ట్రేలియాలోని డెన్‌హామ్‌ను తాకినప్పుడు ఆకాశం ఇలాగే ఎర్రగా మారింది. అమెరికాకు చెందిన నేషనల్ ఓషియానిక్ అండ్ అట్మాస్ఫియరిక్ అడ్మినిస్ట్రేషన్ ప్రకారం, ఆస్ట్రేలియాలోని ఆ ప్రాంత నేలల్లో ఇనుము శాతం అధికంగా ఉంటుంది. తుపాను గాలుల వల్ల ఈ మట్టి గాలిలో కలిసి ఆక్సీకరణకు గురైనప్పుడు, ఆకాశం అంగారక గ్రహంలా ఎరుపు రంగులోకి కనిపిస్తుంది. కాగా, 'అత్యంత తీవ్రమైన తుపాను'గా భారత వాతావరణ శాఖ (ఐఎండీ) వర్గీకరించిన అర్నబ్ తుపాను, అక్టోబర్ 28న గంటకు 130 కిలోమీటర్ల వేగంతో ఆంధ్రప్రదేశ్ తీరాన్ని దాటింది. దీని ప్రభావంతో భారీ వృక్షాలు నేలకూలాయి, పంటలు, ఇళ్లు నీట మునిగాయి. రవాణా, విద్యుత్ వ్యవస్థలకు తీవ్ర అంతరాయం కలగడంతో పాటు, మత్స్యకార కార్యకలాపాలు పూర్తిగా నిలిచిపోయాయి.

రబీ సాగుపై ఎల్‌నినో పంజా

వాతావరణ మార్పులు, ఎల్‌నినో ప్రభావం దేశంలో వ్యవసాయ రంగంపై ఆందోళన పెంచుతున్నాయి. ఇప్పటికే ఖరీఫ్ (వర్షాకాలం) పంటల సీజన్‌ను అతలాకుతలం చేసిన ఎల్‌నినో ప్రభావం ఇప్పుడు రబీ (శీతాకాలం) పంటలపైనా తీవ్రంగా పడుతోంది. ఈ ఏడాది రుతుపవనాల సీజన్‌లో సాధారణం కంటే 13 శాతం తక్కువ వర్షపాతం నమోదు కావడంతో వాతావరణ సమతుల్యత పూర్తిగా దెబ్బతింది. దీని వల్ల పొలాల్లో తగినంత తేమ లేక రైతులు సాగు పనుల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నేలలో తేమ తగ్గడం సహా సాగునీటి లభ్యతపై ఆందోళనల కారణంగా గోధుమలు, శనగలు సహా పలు పంటల సాగు నెమ్మదించింది. ఈ ఎల్‌నినో- రబీ పంటల విత్తనాలు వేసే ప్రక్రియను తీవ్రంగా ప్రభావితం చేసింది. కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ తాజాగా విడుదల చేసిన నివేదిక ఈ ఆందోళనకరమైన పరిస్థితుల్ని కళ్లకు కట్టింది.

సగానికిపైగా పడిపోయిన గోధుమల సాగు

సాధారణంగా గోధుమల సాగు కాలం దేశంలో అక్టోబర్ నుంచి నవంబర్ వరకు ఉంటుంది. మార్చి- ఏప్రిల్ నాటికి కోతకు వస్తుంది. అయితే కేంద్ర వ్యవసాయ శాఖ రిపోర్ట్ ప్రకారం గత పంటల కాలం (2025-26) అక్టోబర్ 23వ తేదీ గణాంకాలతో పోలిస్తే, ప్రస్తుత పంటల సంవత్సరంలో (2026-27) గోధుమల సాగు విస్తీర్ణం ఏకంగా 59 శాతం క్షీణించింది. గతేడాది ఇదే సమయానికి దేశంలోని వివిధ రాష్ట్రాల్లో 27 వేల (0.27 లక్షలు) హెక్టార్లలో గోధుమ విత్తనాలు వేయగా, ఈసారి చూస్తే అది కేవలం 11 వేల (0.11 లక్షలు) హెక్టార్లకే పరిమితమైంది. గోధుమలతో పాటు



శనగలు, అన్ని రకాల పప్పుధాన్యాల సాగు విస్తీర్ణం కూడా భారీగా పడిపోయింది. గతేడాది అక్టోబర్ 23 నాటికి 3.77 లక్షల హెక్టార్లలో శనగలు సాగు చేయగా, ఈసారి 2.21 లక్షల హెక్టార్లకే పరిమితమైంది. పప్పుధాన్యాలు, నూనె గింజల సాగు తగ్గడం కూడా ఆహార సరఫరాపై ప్రభావం చూపొచ్చనే ఆందోళన వ్యక్తమవుతోంది.

రాజస్థాన్‌లోనే 58 శాతం తగ్గిన రబీ సాగు

రాజస్థాన్ రాష్ట్రంలో రబీ పంటల సాగు విస్తీర్ణం గణనీయంగా తగ్గింది. గోధుమలు, ఆవాలు, బార్లీ, శనగలు, కందులు, బఠానీలు వంటి పంటలు కలిగి గతేడాది ఇక్కడ అక్టోబర్ 23 నాటికి 14.13 లక్షల హెక్టార్లలో సాగు చేశారు. ఈ ఏడాది అదే తేదీ నాటికి చూస్తే 5.93 లక్షల హెక్టార్లలోనే సాగు జరిగింది. ఇక్కడ రికార్డు స్థాయిలో 8.21 లక్షల హెక్టార్ల మేర తగ్గుదల నమోదైంది. ఇది దాదాపు 58 శాతానికి సమానం. తమిళనాడులో కూడా రబీ సాగు విస్తీర్ణం సగానికి సగం తగ్గింది. యూపీలో స్వల్పంగా ప్రభావం కనిపిస్తోంది. మధ్యప్రదేశ్‌లో గతేడాది 0.20 లక్షల హెక్టార్లలో రబీ సాగు కాగా, ఈసారి అసలు నమోదు కాలేదు. ఉత్తరాఖండ్‌లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. కేరళంలో గతేడాది 0.14 లక్షల హెక్టార్లతో పోలిస్తే ఈసారి 0.11 లక్షల హెక్టార్లలో సాగు నమోదైంది. ఇలా దేశవ్యాప్తంగా 2026, అక్టోబర్ 23 వ తేదీ నాటికి చూస్తే రబీ పంటల మొత్తం సాగు విస్తీర్ణం 18.02 లక్షల హెక్టార్లుగా ఉంది. గతేడాది ఇదే తేదీ నాటికి ఇది ఏకంగా 28.26 లక్షల హెక్టార్లుగా ఉండటం గమనార్హం. ఎల్‌నినో కారణాలతో ఈసారి 10.24 లక్షల హెక్టార్ల వరకు తగ్గుదల నమోదైంది. ఈసారి శీతాకాలంలో వరి సాగు విస్తీర్ణం కూడా సగానికి సగం తగ్గింది. ఇదిలా ఉండగా, జొన్న, సజ్జ, రాగులు, ఇతర చిరుధాన్యాలు వంటి వాటి సాగు విస్తీర్ణం మాత్రం 13 వేల హెక్టార్ల నుంచి ఈసారి 23 వేల హెక్టార్లకు పెరగడం విశేషం. అయితే అన్ని రాష్ట్రాల్లో సాగు తగ్గలేదు. కర్ణాటకలో రబీ పంటల సాగు విస్తీర్ణం 1.80 లక్షల హెక్టార్ల నుంచి 1.91 లక్షల హెక్టార్లకు పెరిగింది. ఆంధ్రప్రదేశ్‌లో కూడా 0.23 లక్షల హెక్టార్లతో పోలిస్తే ఈసారి 0.37 లక్షల హెక్టార్లలో సాగు నమోదైంది. భారత వాతావరణ శాఖ గణాంకాల ప్రకారం దేశంలో రుతుపవనాల సీజన్‌లో జూన్- సెప్టెంబర్ మధ్య దేశంలో సాధారణం కంటే 13 శాతం తక్కువ వర్షపాతం నమోదైంది. పంజాబ్‌లో సాధారణం కంటే 38 శాతం, రాజస్థాన్‌లో 22 శాతం తక్కువ వర్షపాతం నమోదైంది. సెప్టెంబర్ చివరినాటికి ఈ రాష్ట్రాల్లోని జలాశయాల్లో నీటి నిల్వలు కూడా తక్కువగా ఉన్నాయి. దేశంలోని మొత్తం గోధుమ సాగు విస్తీర్ణంలో పంజాబ్, రాజస్థాన్ రాష్ట్రాల వాటానే 31 శాతంగా ఉండగా, ఈ రాష్ట్రాల్లోనే ఇప్పుడు ఎక్కువగా సాగు విస్తీర్ణం తగ్గడం ఆందోళన కలిగిస్తోంది.

పోలీసుల లాఠీలకు భయపడొద్దు

నవంబర్ 1న ఇండీ కూటమి తలపెట్టిన చలో దిల్లీ ర్యాలీలో ప్రతిఒక్కరూ పాల్గొనాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పిలుపునిచ్చారు. పోలీసులు, లాఠీలకు భయపడాల్సిన అవసరం లేదన్నారు. తమ కుతంత్రాలను ప్రయోగించే దమ్ము బీజేపీకి లేదన్నారు. రాజ్యాంగాన్ని రక్షించుకోవటానికి, దేశాన్ని కాపాడుకోవడానికి కలిసికట్టుగా నడుద్దామని రాహుల్ గాంధీ అన్నారు. ముఖ్యంగా రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా విద్యార్థి సంఘాలన్నీ ఈ మార్చ్‌లో పాల్గొనాలని కోరారు. ఇదో అద్భుతమైన మార్చ్ కాబోతుందని అన్నారు. ఇది కేవలం ఒక నిరసన మాత్రమే కాదని, ఈ దేశ ఆత్మ కోసం చేస్తున్న ప్రదర్శనగా రాహుల్ గాంధీ అభివర్ణించారు. "చలో దిల్లీ రాంలీలా మార్చ్, ఇది ప్రజాస్వామ్యాన్ని రక్షించడానికి, ఓటు చోరీని అరికట్టడానికి, రాజ్యాంగాన్ని రక్షించడానికి చేపట్టిన పాదయాత్ర. ఇది ఏ ఒక్క రాజకీయ పార్టీది కాదు, ఇది భారతదేశ ఆత్మ పాదయాత్ర. నరేంద్ర మోదీ, అమిత్ షా, జ్ఞానేష్ కుమార్‌లతో విసిగిపోయిన ప్రజలందరూ, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కోరుకునేవారు, రాజ్యాంగాన్ని రక్షించాలని కోరుకునే వారందరూ రావాలి. పోలీసులు, లాఠీల గురించి భయపడకండి. కుతంత్రాలను ప్రయోగించే దమ్ము బీజేపీకి లేదు. మాతో కవాతు చేయండి. రాజ్యాంగాన్ని, దేశాన్ని రక్షించడానికి మనం కలిసి నడుద్దాం. ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఇది దేశం కోసం జరుగుతున్న యాత్ర, ఇది మీ యాత్ర. మీరందరూ రండి మనమందరం కలిసి రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని



కాపాడుకుందాం. భారతదేశంపై దాడి జరుగుతోందని, భావ వ్యక్తీకరణపై, ఆలోచనలపై, దాడి జరుగుతోందని మీరు భావిస్తే రాజకీయలతో సంబంధం లేకుండా వచ్చి మాతో చేరండి. ఇది ఒక అద్భుతమైన యాత్ర కానుంది. ఇది మన దేశ ఆత్మను కాపాడేందుకు జరుగుతున్న యాత్ర."

ఖర్గే నివాసంలో ఇండీ కూటమి నేతల మీటింగ్

మరోవైపు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నివాసంలో 'ఇండీ' కూటమికి చెందిన ఎంపీలు సమావేశమయ్యారు. ఖర్గేతో పాటు ప్రియాంక గాంధీ, కేసీ వేణుగోపాల్, జైరాం రమేశ్?, గౌరవ్ గొగోయ్? సహా ఇతర పార్టీల నేతలు పాల్గొన్నారు. శుక్రవారం జరగబోయే 'మాక్ పార్లమెంట్'తో పాటు ర్యాలీ ఏర్పాట్లపై చర్చించారు. మాక్? పార్లమెంట్?లో ప్రధాన ఎన్నికల కమిషనర్ (జజుజ) జ్ఞానేష్ కుమార్‌పై ప్రతీకాత్మకంగా 'అభిశంసన' ప్రక్రియను చేపట్టాలని వారు భావిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని పార్లమెంటరీ కార్యకలాపాల తరహాలో నిర్వహించాలని ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. మొత్తం ప్రక్రియ ఒక పార్లమెంటు సమావేశంలా ఉంటుందని, ఇందులో అధికార, ప్రతిపక్షాలు ఉంటాయని పార్టీ వర్గాలు చెప్పాయి. సుమారు 40 మంది వక్తలు ఈ కార్యక్రమంలో పాల్గొనే అవకాశం ఉందని సమాచారం. లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, రాజ్యసభలో ప్రతిపక్ష నాయకుడు మల్లికార్జున ఖర్గే ఈ కార్యక్రమంలో ప్రసంగించనున్నారు. మాజీ లోక్‌సభ స్పీకర్ మీరా కుమార్ ఈ సమావేశానికి అధ్యక్షత వహిస్తారు. ఈ 'మాక్ పార్లమెంట్' తర్వాత నవంబర్ 1న భారీ బహిరంగ సభ (ర్యాలీ) జరగనుంది.

అనేది దేశంలోని మెజారిటీ వర్గాల ప్రజల రాజ్యాంగబద్ధమైన ఓటు హక్కును లాక్కోవడానికి ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షా పన్నిన ఒక 'కుట్ర' అని కాంగ్రెస్ ఆరోపించింది. ఈ కుట్రను ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ అమలు చేశారని విమర్శించింది. సీఈసీ జ్ఞానేశ్? కుమార్ పదవి నుంచి వైదొలగాలని, ూ×=ను నిలిపివేయాలని, ఈసీఐనెట్ పోర్టల్‌ను పునరుద్ధరించాలని డిమాండ్ చేసింది. ఈ మేరకు కాంగ్రెస్ కమ్యూనికేషన్స్ ఇన్‌చార్జ్ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేష్ ఎక్స్? వేదికగా తెలిపారు. ఎస్ఐఆర్ పూర్తయిన లేదా కొనసాగుతున్న కనీసం ఆరు రాష్ట్రాల్లో, ఇప్పటివరకు గుర్తించిన అనుమానిత విదేశీయుల సంఖ్య సుమారుగా 1,600 మంది ఓటర్లతో పోలిస్తే చాలా తక్కువ అంటూ పేర్కొన్న మీడియా నివేదికను పోస్ట్ చేశారు.

బంగాళాఖాతంలో కొత్త అల్పపీడనం..

'అర్నబ్' తుపాను సృష్టించిన విధ్వంసం నుంచి ఆంధ్రప్రదేశ్ కోస్తా తీరం ఇంకా కోలుకోకముందే మరో ముప్పు పొంచి ఉంది. బంగాళాఖాతంలో కొత్తగా ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా మారి రాష్ట్రం వైపు కదిలే అవకాశం ఉండటంతో తీర ప్రాంత ప్రజలు, రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. భారత వాతావరణ శాఖ (ఐఎండీ) వెల్లడించిన తాజా సమాచారం ప్రకారం, దక్షిణ అండమాన్ సముద్రం పరిసర ప్రాంతాల్లో ఒక అల్పపీడనం ఏర్పడింది. ఇది రానున్న 24 గంటల్లో పశ్చిమ-వాయవ్య దిశగా పయనిస్తూ తీవ్ర అల్పపీడనంగా బలపడనుంది. ఆ తర్వాత మరో 24 గంటల్లో ఆగ్నేయ బంగాళాఖాతంలో వాయుగుండంగా కేంద్రీకృతమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. ఈ వాతావరణ వ్యవస్థ మరింత బలపడి ఆంధ్రప్రదేశ్ తీరం వైపు పయనించే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. దీని ప్రభావంతో నవంబర్ 2, 3 తేదీల్లో ఉత్తర, దక్షిణ కోస్తాంధ్ర జిల్లాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఇప్పటికే 'అర్నబ్' తుపాను కారణంగా పంట నష్టం, ఆస్తి నష్టంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న కోస్తా జిల్లాల ప్రజలను ఈ కొత్త హెచ్చరిక మరింత ఆందోళనకు గురిచేస్తోంది. రానున్న రోజుల్లో దీని తీవ్రత, కదలికలపై మరింత స్పష్టత వస్తుందని అధికారులు పేర్కొన్నారు.



డిజిటల్ మోసాలకు బ్యాంకులే నష్టపరిహారం చెల్లించేలా జవాబుదారీగా చేయాలి

డిజిటల్ మోసాలు పెరుగుతున్న వేళ సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. డిజిటల్ మోసాల బాధితులకు నష్ట పరిహారం చెల్లించేలా బ్యాంకులను జవాబుదారీగా చేయాలని చెప్పింది. ఒకవేళ బ్యాంక్? తగిన శ్రద్ధ వహించడంలో విఫలమవడం వల్లే మోసం జరిగినట్లు రుజువైతే, డిజిటల్ అరెస్టుల వంటి నేరాల బాధితులకు వారు కోల్పోయిన మొత్తాన్నైనా నష్టపరిహారంగా అందించాలని ఆదేశించింది. బాధితులకు తగిన నష్టపరిహారం అందించేందుకు ప్రతిపాదిత నియంత్రణ చట్రం తప్పనిసరిగా నిబంధనలు కల్పించాలని ధర్మాసనం స్పష్టం చేసింది. డిజిటల్ అరెస్ట్ కుంభకోణం అంశంపై సుమోటోగా విచారణ జరిపిన సీజేఐ జస్టిస్? సూర్యకాంత్, జస్టిస్ జయమాల్య బాగ్చి, జస్టిస్ వి. మోహనలతో కూడిన ధర్మాసనం ఈ మేరకు వ్యాఖ్యానించింది. డిసెంబర్ 31 నాటికి అమల్లోకి రానున్న ఆర్‌బీఐ కేవైసీ సవరణ ఆదేశాలను పరిశీలిస్తామని సుప్రీంకోర్టు తెలిపింది. ప్రతిపాదిత మార్గదర్శకాల పరిధిలోకి వచ్చే ఆర్థిక సంస్థల వివరాలను, బాధితులకు నష్టపరిహారం అందించడానికి పరిశీలిస్తున్న చర్యలను తెలియజేయాలని ధర్మాసనం ఆర్‌బీఐని కోరింది. మోసపోతున్న వినియోగదారుల అసాధారణ లావాదేవీల గురించి సమీపంలోని పోలీస్ స్టేషన్లను అప్రమత్తం చేయడం బ్యాంకుల విధి అని తెలిపింది. ఖాతాదారుని నిర్ధరిత లావాదేవీల సరళికి భిన్నంగా ఉండే అసాధారణ లావాదేవీలను తాత్కాలికంగా నిలిపివేయడం, అనుమానాస్పద కార్యకలాపాలపై ఆటోమేటెడ్ రిపోర్టింగ్, లావాదేవీల ప్రామాణికతను నిర్ధరించడానికి భౌతిక ధ్రువీకరణ వంటి తప్పనిసరి నివారణ చర్యల అవసరాన్ని గుర్తు చేసింది. విచారణ సందర్భంగా కేంద్రం, ఇతర అధికారుల తరఫున హాజరైన అటార్నీ జనరల్ ఆర్. వెంకటరమణి, గత ఏడాదితో పోలిస్తే నమోదైన డిజిటల్ అరెస్టు కేసులు సుమారు 50 శాతం తగ్గాయని కోర్టుకు తెలిపారు. కోర్టు జోక్యం, ప్రభుత్వ మంత్రిత్వ శాఖలు, విభాగాల సమన్వయ చర్యలు, ప్రజా అవగాహన ప్రచారాల వల్లే ఈ తగ్గుదల సాధ్యమైందని ఆయన పేర్కొన్నారు.

'విద్యావంతులు డిజిటల్ మోసాలకు ఎలా బలి అవుతున్నారు'

మరోవైపు విద్యావంతులైన పౌరులు కూడా ఇలాంటి డిజిటల్ మోసాలకు ఎలా బలి అవుతున్నారంటూ సుప్రీం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ప్రజా చైతన్య కార్యక్రమాలు, వార్తా కథనాలు, కోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ ప్రజలు ఇంకా మోసపోతుండటం పట్ల భారత ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. "మేము ఆశ్చర్యపోతున్న విషయం ఏమిటంటే ప్రజలకు ఇంకా ఎందుకు అర్థం కావడం లేదు? బాధితులకు ఏమైంది? ఈ బాధితులు ఇలా ఎలా చిక్కుల్లో పడుతున్నారు? వారికి ఈ ప్రాథమిక విషయం అర్థం కావడం లేదా? మొబైల్‌లో అరెస్టు అవుతామనే భయం ఏమిటి? మీడియాలో దీని గురించి అంతగా ప్రచారం జరుగుతోంది కదా! ఒక ప్రజాస్వామ్య దేశంలో ఉంటూ మొబైల్ ఫోన్ ద్వారానే అరెస్టు చేస్తున్నారని ఎవరైనా ఎలా నమ్మగలరా?" అని అసహనం వ్యక్తం చేశారు. డిజిటల్ అరెస్టులను అరికట్టడానికి చాలా చర్యలు తీసుకుంటున్నప్పటికీ, ఈ సమస్య నిరంతరాయంగా కొనసాగుతోందని తనకు పదేపదే సమాచారం అందుతోందని ఈ కేసులో అమికస్ క్యూరీగా ఉన్న సీనియర్ న్యాయవాది ఎన్.ఎస్. నాప్పినై కోర్టుకు చెప్పారు. గత వారం ఇలాంటి ఘటనతో ఒక మహిళ రూ. 2.5 కోట్లు కోల్పోయిందని ఆమె కోర్టుకు తెలిపారు. "ఈ ప్రాథమిక విషయం వారికి అర్థం కావడం లేదా? మొబైల్ ద్వారా అరెస్టు అవుతామనే భయం ఏమిటి? మొబైల్‌ను గోడకు కొడితే అరెస్టు ఆగిపోతుంది. ప్రజలలో ఏదో లోపం ఉంది. అందులో ఏముందో దేవుడికే తెలియాలి. మిమ్మల్ని మీరే బాధితులుగా చేసుకుంటున్నారు. చదువుకున్న వారందరూ మోసపోతుండటం మాకు నిరాశ కలిగిస్తోంది. మీరే డిజిటల్ పద్ధతిలో అరెస్టు అయితే తర్వాతి తరానికి ఏమి అందిస్తారు? డిజిటల్ అరెస్ట్?పై ఏమైనా ఉత్తర్వులు ఉన్నాయేమో తెలుసుకోవడానికి ప్రజలు కోర్టు వెబ్‌సైట్‌కు కూడా వెళ్లవచ్చు." అని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ అన్నారు.

మార్చి నాటికి భారత్‌లో ఎండలతో 55 వేల మరణాల ముప్పు?

భారత్‌కు ఎల్‌నినో రూపంలో మరో వాతావరణ ముప్పు పొంచి ఉందా? రాబోయే నెలల్లో అసాధారణ ఉష్ణోగ్రతలు ప్రాణనష్టాన్ని పెంచే ప్రమాదం ఉందని తాజా పరిశోధన ఆధారిత అంచనాలు హెచ్చరిస్తున్నాయి. అమెరికాలోని షికాగో విశ్వవిద్యాలయానికి చెందిన 'క్లైమేట్ ఇంపాక్ట్ ల్యాబ్' రూపొందించిన కొత్త ట్రాకర్ ప్రకారం.. 2026 అక్టోబర్ నుంచి 2027 మార్చి వరకు భారత్‌లో అధిక వేడి కారణంగా సాధారణ స్థాయికి మించి సుమారు 55 వేల మరణాలు సంభవించే అవకాశం ఉంది. వీటిలో ఎక్కువ భాగం మార్చిలోనే నమోదయ్యే ప్రమాదం ఉందని అంచనా. ఇది వాతావరణ సమాచారం, ఉష్ణోగ్రతల అంచనాలు, గతంలో వేడికి సంబంధించిన మరణాల మధ్య ఉన్న సంబంధాల ఆధారంగా రూపొందించిన నమూనా అంచనా మాత్రమే. వాస్తవంగా ఎంతమంది మరణిస్తారో ఇది కచ్చితంగా చెప్పడం లేదు. ఎల్‌నినో అంటే పసిఫిక్ మహాసముద్రంలోని మధ్య, తూర్పు ప్రాంతాల్లో సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు అసాధారణంగా పెరగడం. దీనివల్ల ప్రపంచవ్యాప్తంగా గాలుల దిశ, వర్షపాతం, ఉష్ణోగ్రతల్లో మార్పులు వస్తాయి. ఈసారి ఎల్‌నినో ప్రభావం తీవ్రంగా ఉండవచ్చని కొందరు నిపుణులు భావిస్తున్నారు. ప్రపంచ వాతావరణ సంస్థ (డబ్ల్యూఎంఓ) కూడా ఈ ఏడాది ఎల్‌నినో బలంగా ఉందని, డిసెంబర్‌లో గరిష్ఠ స్థాయికి చేరే అవకాశం ఉందని హెచ్చరించింది. దీని ప్రభావాలు 2027 ప్రారంభం వరకు కొనసాగవచ్చని అంచనా. కొత్త ట్రాకర్ అంచనాల ప్రకారం.. అక్టోబర్ నుంచి వచ్చే ఏడాది మార్చి వరకు ప్రపంచవ్యాప్తంగా అధిక వేడి కారణంగా సాధారణ స్థాయికి మించి సుమారు 3.73 లక్షల మరణాలు సంభవించే అవకాశం ఉంది. ఈ ఆరు నెలల కాలంలో నైజీరియాలో 56 వేల మరణాలు, భారత్‌లో 55 వేల మరణాలు సంభవించవచ్చని అంచనా. ఇండోనేషియాలో 29 వేలు, బ్రెజిల్‌లో 19 వేల మరణాలు సంభవించే ప్రమాదం ఉందని ట్రాకర్ పేర్కొంది. అయితే ఈ అంచనాలు మరణాలు తప్పనిసరిగా జరుగుతాయని చెప్పడం లేదు. ముందస్తు హెచ్చరికలు, తాగునీటి సదుపాయాలు, చల్లదనం కల్పించే కేంద్రాలు, బయట పనిచేసే కార్మికులకు రక్షణ, ఆరోగ్య సేవలను మెరుగుపరచడం ద్వారా ప్రాణనష్టాన్ని తగ్గించవచ్చని పరిశోధకులు సూచిస్తున్నారు.

మహువా మొయిత్రా పిటిషన్ కొట్టివేత

దేశ ఆర్థిక మార్కెట్లలో పెట్టుబడులకు సంబంధించి సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఆల్టర్నేటివ్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్స్, ఫారిన్ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్ల పోర్ట్‌ఫోలియోలు, వాటి అసలు లబ్ధిదారుల వివరాలను బహిర్గతం చేయాలని సెబీని ఆదేశించలేమని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ మేరకు ఎంపీ మహువా మొయిత్రా దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ బి.వి. నాగరత్న, జస్టిస్ ఆర్.మహదేవన్, జస్టిస్ డి.కె.ఉపాధ్యాయలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం కొట్టివేసింది. ఒక ఎంపీగా ఈ అంశాన్ని పార్లమెంటులో ఎందుకు లేవనెత్తలేదని, అక్కడ ఎందుకు చర్చ కోరలేదని ధర్మాసనం ప్రశ్నించింది. పెట్టుబడిదారుల వివరాలను బహిర్గతం చేయటానికి ప్రస్తుతం చట్టపరమైన వ్యవస్థ కానీ ఫ్రేమ్‌వర్క్ లేదని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. ఇందుకోసం కోర్టు ఒక కొత్త నియంత్రణ ఫ్రేమ్‌వర్క్‌ను సృష్టించాల్సి ఉంటుందని, రాజ్యాంగంలోని ఆర్టికల్ 32 కింద తనకు ఉన్న అధికార పరిధిని ఉపయోగించి కోర్టు అలాంటి పనిని చేయలేదని చెప్పింది. అయినా సెబీకి ఆదేశాలు ఇవ్వొచ్చని పిటిషనర్ తరఫు న్యాయవాదులు తెలిపారు. ఈ ఫండ్స్ వెనక ఉన్న అసలు వ్యక్తులు కంపెనీల షేర్ల విలువను అమాంతం పెంచి అమాయక పెట్టుబడిదారులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. అందువల్ల అసలు లబ్ధిదారుల వివరాలు వెల్లడించేలా ఆదేశించాలని కోరారు. కంపెనీల్లో జరుగుతున్న భారీ పెట్టుబడుల వెనుక ఎవరున్నారో తెలుసుకునే హక్కు సాధారణ పెట్టుబడిదారులకు ఉండాలని అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా విదేశీ సంస్థల ద్వారా అస్పష్టమైన మార్గాల్లో పెట్టుబడులు వచ్చినప్పుడు ఇది మరింత ముఖ్యమని పిటిషనర్ తరఫు న్యాయవాది ప్రశాంత్ భూషణ్ వాదించారు. అపారదర్శక ఆర్థిక సాధనాల ద్వారా స్టాక్ మార్కెట్‌ను తారుమారు చేసే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. సెబీ అనేది సెక్యూరిటీ మార్కెట్లను నియంత్రించే సంస్థ అని, ఏఐఎఫ్, ఎఫ్‌పీఐల కార్యకలాపాలను పర్యవేక్షించడం దాని బాధ్యత అని పేర్కొన్నారు. అయితే, ప్రజా ప్రయోజనాల దృష్ట్యా అంతిమ లబ్ధిదారుల వివరాలను వెల్లడించడం అవసరమని కోర్టు భావిస్తే, మార్కెట్‌లోని పెట్టుబడుల వెనుక ఎవరున్నారో పౌరులు తెలుసుకునేందుకు వీలుగా ఆదేశించవచ్చని భూషణ్ కోర్టుకు చెప్పారు. ఈ సమస్య కేవలం సెబీ వద్ద సమాచారం ఉండటం లేదా లేకపోవడానికి సంబంధించినది మాత్రమే కాదన్నారు. షేర్లను ఎవరు కొనుగోలు చేస్తున్నారు, విక్రయిస్తున్నారు? ఆ పెట్టుబడుల వల్ల అంతిమంగా ఎవరు లబ్ధి పొందుతున్నారు

పరిశ్రమలకు భారీ ప్రోత్సాహకాలు

-మొదటిపేజీ తరువాయి

సంబంధించిన ప్రతిపాదనలపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అమరావతి ప్రభుత్వ సముదాయంలోని జీఏడీ టవర్‌లో విద్యుత్, శీతలీకరణ, అగ్నిమాపక భద్రత, లిఫ్టులు, ఫైర్ అలారాలు, పబ్లిక్ అడ్రస్ వ్యవస్థ, ప్లంబింగ్ తదితర హైసైడ్ మెకానికల్, ఎలక్ట్రికల్, ప్లంబింగ్ పనులకు రూ. 448.31 కోట్ల టెండర్‌కు ఆమోదం తెలిపారు. టవర్లు 1, 2లో ఇదే తరహా పనులకు రూ. 768.89 కోట్లు, టవర్లు 3, 4లో పనులకు రూ. 708.12 కోట్ల కాంట్రాక్టు ప్రతిపాదనలకు ఆమోదముద్ర వేశారు. మూడు పనుల మొత్తం కాంట్రాక్టు విలువ దాదాపు 19వందల 25.33 కోట్లు. పన్నులు, సుంకాలు అదనం. అత్యల్ప టెండర్‌దారుల బిడ్లను ఆమోదించి పనులు అప్పగించేందుకు ఏజీఐసీఎల్? మేనేజింగ్ డైరెక్టర్‌కు అధికారం కల్పించే ప్రతిపాదనకు ఆమోదం లభించింది.

పారిశ్రామిక అభివృద్ధి విధానం 4.0:

డిజిటల్ మౌలిక సదుపాయాల అభివృద్ధిలో భాగంగా విశాఖ పట్నం జిల్లా అడవివరం, ముడసర్లోవ ప్రాంతాల్లో జీవీఎంసీకి చెందిన 5.84 ఎకరాల భూమిని విజాగ్ హైపర్‌స్కేల్ డేటా సెంటర్ పార్క్ లిమిటెడ్‌కు లీజుకు ఇచ్చే ప్రతిపాదనకు ఆమోదం లభించింది. అదానీ ఇన్‌ఫ్రా ఇండియా అనుబంధ సంస్థ అయిన ఈ కంపెనీకి ప్రత్యేక రాయితీలు కల్పించారు. విజయనగరం జిల్లా శ్రీరాంపురంలో స్టీల్ ఎక్స్ఛేంజ్ ఇండియా లిమిటెడ్ కు 5 వేల194 కోట్ల పెట్టుబడితో ఏడాదికి పది లక్షల టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో ప్లాంటు ఏర్పాటు, మూడు వేల మందికి ఉపాధి కల్పించే ప్రాజెక్టుకు రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధి విధానం 4.0 కింద ప్రత్యేక ప్రోత్సాహకాలు కల్పించే ప్రతిపాదనకు ఆమోదం లభించింది. రెనైసాన్స్ సోలార్ అండ్ ఎలక్ట్రానిక్ మెటీరియల్స్ సంస్థకు 91.10 ఎకరాలు కేటాయించి, 3 వేల 700 కోట్ల పెట్టుబడితో 5 గిగావాట్ల సామర్థ్యం కలిగిన సమీకృత సిలికాన్ క్రిస్టల్, వేఫర్ తయారీ కేంద్రం ఏర్పాటు ప్రతిపాదనకు గ్రీన్ సిగ్నల్ వచ్చింది.

రామ్‌కో సిమెంట్స్ వాణిజ్య ఉత్పత్తి ప్రారంభ గడువు సవరణ, అదనపు ప్రోత్సాహకాలు, తొమ్మిది సంస్థలకు ఎర్లీ బర్డ్ ఇన్సెంటివ్ పథకం కింద మూలధన రాయితీల మంజూరు వంటి ప్రతిపాదనలకు క్యాబినెట్ ఆమోదం లభించింది. శ్రీ సిమెంట్‌కు వైఎస్సార్ కడప జిల్లా జమ్మలమడుగు మండలం ఎస్.ఉప్పలపాడులో 452 ఎకరాలు, జై రాజ్ ఇస్పాత్‌కు కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం గుట్టపాడులో 418.55 ఎకరాలు కేటాయించే ప్రతిపాదనలకూ ఒకే చెప్పారు. పెట్టుబడుల ప్రోత్సాహక మండలిలో తీసుకున్న నిర్ణయాలకు అనుగుణంగా వివిధ పరిశ్రమలకు భూకేటాయింపులకు ఆమోదం తెలిపారు. నెల్లూరు జిల్లా మర్రిపాడు మండలం అల్లంపాడులో సన్‌షైన్ ఎనర్జిటిక్స్‌కు 455.91 ఎకరాలు, మునీష్ డిఫెన్స్ సొల్యూషన్స్‌కు దుత్తలూరు ప్రాంతంలో 250 ఎకరాలు, ఆదిత్య ప్రెసిటెక్‌కు 300 ఎకరాలు, జాక్సన్ సోలార్ ఇంటిగ్రేటెడ్‌కు కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం మీడివేములలో 290 ఎకరాలు ఇందులో ఉన్నాయి.

ఏపీఐఐసీకి బదిలీ ప్రతిపాదనకు గ్రీన్ సిగ్నల్

కర్నూలు జిల్లా ఓర్వకల్లులో రిలయన్స్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ ప్యాకేజ్డ్ శీతల పానీయాలు, జ్యూస్‌లు, ప్యాకేజ్డ్ తాగునీటి తయారీ కేంద్రం ఏర్పాటు కోసం రూ.2,606 కోట్ల సవరించిన పెట్టుబడి ప్రతిపాదనకు ఆమోదం లభించిశీది. రక్షణ పరిశ్రమలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా ఏపీఐఐసీ ఆధ్వర్యంలో సామగ్రి, క్లస్టర్ భూముల కేటాయింపు నిబంధనలకు ఆమోదం దక్కింది. ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం వేదాద్రిలో 713.04 ఎకరాల ప్రభుత్వ భూమిని మార్కెట్ విలువ ఆధారంగా ఏపీఐఐసీకి బదిలీ చేసే ప్రతిపాదనకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఐటీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ల రంగాల విస్తరణకు సంబంధించిన ప్రతిపాదనలకూ మంత్రివర్గం ఆమోదం లభించింది. అమరావతి క్వాంటమ్ వ్యాలీ పరిధిలో సుమారు 250 ఎకరాల్లో క్వాంటమ్ హార్డ్‌వేర్ తయారీ పార్కు ఏర్పాటు, అవసరమైన బడ్జెట్ సహకారం అందించే ప్రతిపాదనకు కూడా ఆమోదం లభించిశీది. వ్యవసాయ రంగానికి సంబంధించిన ప్రతిపాదనల్లో కృష్ణా జిల్లాలోని మెట్ట ప్రాంతాలకు సాగునీరు అందించే కోటపాడు లిఫ్ట్, చనుబండ, విస్సన్నపేట లిఫ్ట్ పథకాల పనుల కొనసాగింపునకు రూ.698.90 కోట్ల ప్రతిపాదనకు ఆమోదం తెలిపారు. అనంతపురం జిల్లాలోని ఉరవకొండ నియోజకవర్గంలో కమ్యూనిటీ లిఫ్ట్ కమ్ డ్రిప్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనుల కొనసాగింపునకు కూడా ఆమోదం లభించిశీది. విద్యుత్ ఉత్పత్తి సంస్థల ఆర్థిక అవసరాలకు సంబంధించిన ప్రతిపాదనలకూ మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రాయలసీమ స్టీల్ సంస్థకు 2029 అక్టోబరు వరకు తాత్కాలిక, చార్జీ విధానంలో ఏటా 0.025 టీఎంసీల నీటిని కేటాయించే ప్రతిపాదనకు కూడా ఆమోదం దక్కింది. రోజుకు గరిష్ఠంగా 2,000 ఘనపు మీటర్ల నీటి అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నారు.

మరో బయోగ్యాస్ ప్లాంటు:

రాష్ట్ర సమగ్ర స్వచ్ఛ ఇంధన విధానం–2024 కింద బయో గ్యాస్, పవన విద్యుత్, పవన–సౌర హైబ్రిడ్ ప్రాజెక్టులకు ప్రోత్సాహకాలు కల్పించే ప్రతిపాదనలకు క్యాబినెట్ లో ఆమోదం తెలిపారు. చిత్తూరు జిల్లా విజయపురం మండలం కలియంబాక్కంలో ఐరా బయోఎనర్జీ రోజుకు 12 టన్నుల సామర్థ్యంతో కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంటు ఏర్పాటు చేయనుంది. ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం మండలం తాడువాయిలో ఆంధ్రా షుగర్స్ రోజుకు పది టన్నుల సామర్థ్యంతో మరో బయోగ్యాస్ ప్లాంటు ఏర్పాటు చేయనుంది. ఈ రెండు ప్రాజెక్టులకు విధానం ప్రకారం ప్రోత్సాహకాలు కల్పించే ప్రతిపాదనలకు ఆమోదం లభించింది. కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు మండలం కడివెల్లి, సమీప గ్రామాల్లో విండ్‌రోరా ఎనర్జీకి 500 మెగావాట్ల పవన విద్యుత్ ప్రాజెక్టు కేటాయింపునకు ఆమోదం తెలిపారు. వివిధ జిల్లాల్లో పారిశ్రామిక పార్కులు, సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల పార్కుల ఏర్పాటుకు ప్రభుత్వ భూములను ఏపీఐఐసీకి బదిలీ చేసే ప్రతిపాదనలకు ఆమోదం లభించిశీది. ప్రకాశం జిల్లా సింగరాయకొండ మండలం సోమరాజుపల్లిలో ఐదు ఎకరాల ప్రభుత్వ భూమిని కొండపి నియోజకవర్గంలోని మత్స్యకార బాలికల కోసం శాశ్వత పాఠశాల భవనం, వసతి గృహం నిర్మించేందుకు ఉచితంగా కేటాయించే ప్రతిపాదనకు ఆమోదం తెలిపారు. పర్యాటక, ఆతిథ్య రంగాల్లో పెట్టుబడులకు సంబంధించిన ప్రతిపాదనలకూ మంత్రివర్గం ఆమోదం తెలిపింది. కాకినాడలో లాలా ల్యాండ్ వాటర్ అండ్ అమ్యూజ్‌మెంట్ పార్కు అభివృద్ధికి మాన్ ప్రకృతి గ్రూప్స్‌కు ప్రోత్సాహకాలు కల్పించాలన్న రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సిఫారసులకు ఆమోదం లభించిశీది. అనంతపురంలో రాయల్ ఆర్కిడ్స్ బ్రాండ్ కింద ఫోర్‌స్టార్ హోటల్ ఏర్పాటు కోసం స్కై రిట్రీట్స్ సంస్థకు ప్రోత్సాహకాలు అందించే ప్రతిపాదనకూ ఆమోదం దక్కింది. 2026--27 ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్‌లో ధాన్యం సేకరణ కార్యకలాపాలకు సంబంధించి ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఆమోదించే అంశానికి మంత్రివర్గం ఆమోదం లభించింది. నీతి ఆయోగ్ 11వ పాలక మండలి సమావేశంలోని కార్యాచరణ నివేదికను మంత్రివర్గం పరిశీలించింది. అర్నబ్ తుపానుకు సంబంధించిన పరిస్థితులపై రియల్ టైమ్ గవర్నెన్స్ శాఖ రూపొందించిన నివేదికనూ సమావేశంలో చర్చించారు.

భయం వద్దు.. ఆదుకుంటాం!

-మొదటిపేజీ తరువాయి

వేగవంతం చేస్తామని తెలిపారు. గురువారం తుపాన్ ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన ఆయన.. దెబ్బతిన్న పంటలు, విద్యుత్ వ్యవస్థ, నివాస ప్రాంతాలను పరిశీలించారు. పునరావాస కేంద్రాల్లో ఆశ్రయం పొందుతున్న బాధితులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ఏరియల్ సర్వే అనంతరం క్షేత్రస్థాయిలో పర్యటన

మొదట ఏరియల్ వ్యూ ద్వారా తుపాన్ ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన ముఖ్యమంత్రి, అనంతరం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని కాట్రేనికోన మండలానికి చేరుకున్నారు. చెయ్యేరు, వేట్లపాలెం, గచ్చకాయలపొర గ్రామాల్లో పర్యటించి తుపాన్ కారణంగా దెబ్బతిన్న ప్రాంతాలను పరిశీలించారు. పంటలు నష్టపోయిన రైతులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. పునరావాస కేంద్రాల్లో ఉన్న ప్రజల అవసరాలు, వారికి అందుతున్న సదుపాయాలపై ఆరా తీశారు. అనంతరం ముమ్మిడివరం నియోజకవర్గంలోని గచ్చకాయలపొర గ్రామంలో నిర్వహించిన మీడియా సమావేశంలో సీఎం మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో పర్యటిస్తేనే ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, జరిగిన నష్టం గురించి వాస్తవ పరిస్థితులు తెలుస్తాయని పేర్కొన్నారు. అందుకే నేరుగా ప్రభావిత ప్రాంతాలకు వచ్చి పరిస్థితిని పరిశీలించినట్లు తెలిపారు.

చెట్టుకు రూ.1,500 పరిహారం

తుపాన్ కారణంగా నష్టపోయిన రైతులకు సహాయం అందిస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. దెబ్బతిన్న ఒక్కో కొబ్బరిచెట్టుకు రూ.1,500, ఆయిల్‌పామ్ చెట్టుకు కూడా రూ.1,500 చొప్పున పరిహారం అందించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. పంటలు, తోటలు, ఇతర ఆస్తులకు జరిగిన నష్టాన్ని అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి అంచనా వేయాలని సూచించారు. నష్టపోయిన రైతులకు సహాయం అందించే ప్రక్రియలో జాప్యం జరగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయంపై ఆధారపడి జీవించే కుటుంబాలకు తగిన భరోసా కల్పించడం ప్రభుత్వ బాధ్యతని పేర్కొన్నారు.

బాధితులకు బియ్యం, నిత్యావసర సరుకులు

పునరావాస కేంద్రాల్లో ఆశ్రయం పొందిన కుటుంబాలు తిరిగి తమ ఇళ్లకు వెళ్లే సమయంలో సహాయం అందిస్తామని చంద్రబాబు తెలిపారు. ఒక్కో కుటుంబానికి 25 కిలోల బియ్యం, నిత్యావసర సరుకుల ప్యాకెట్‌తో పాటు ఖర్చుల కోసం నగదు అందించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. తుపాన్ కారణంగా ఇళ్లు, నివాస ప్రాంతాలు దెబ్బతిన్నవారికి అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రజలు సాధారణ జీవనానికి తిరిగి చేరుకునే వరకు సహాయక చర్యలు కొనసాగించాలని స్పష్టం చేశారు. పునరావాస కేంద్రాల్లో తాగునీరు, ఆహారం, ఇతర అవసరమైన సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని అధికార యంత్రాంగానికి సూచించారు.

విద్యుత్ పునరుద్ధరణకు ప్రత్యేక చర్యలు

కోనసీమ జిల్లాలో తుపాన్ కారణంగా సుమారు 8 వేల విద్యుత్ స్తంభాలు నేలకొరిగినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. దెబ్బతిన్న విద్యుత్ స్తంభాలను తిరిగి ఏర్పాటు చేసి, వీలైనంత త్వరగా విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలని ఆదేశించారు. విద్యుత్ శాఖ సిబ్బంది నిరంతరం పనిచేస్తూ పరిస్థితిని చక్కదిద్దాలని సూచించారు. పునరుద్ధరణ పనులకు అదనపు సిబ్బంది అవసరమవడంతో తెలంగాణ ప్రభుత్వంతో మాట్లాడి వెయ్యి మంది సిబ్బందిని పంపాలని కోరినట్లు తెలిపారు. అవసరమైతే కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నుంచి కూడా సిబ్బందిని రప్పిస్తామని వెల్లడించారు. విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడకుండా పునరుద్ధరణ పనులను ప్రాధాన్య క్రమంలో చేపట్టాలని అధికారులకు సూచించారు.

దెబ్బతిన్న నివాసాల పునరుద్ధరణకు ఆదేశాలు

తుపాన్ ప్రభావంతో దెబ్బతిన్న పాకలు, నివాసాలను పునరుద్ధరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. ఇళ్లు దెబ్బతిని ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు అవసరమైన సహాయం అందించాలన్నారు. ప్రజలకు తక్షణ ఉపశమనం కలిగించే పనులను ముందుగా చేపట్టి, అనంతరం ఇతర పునరుద్ధరణ కార్యక్రమాలను పూర్తి చేయాలని సూచించారు.

మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి సూచన

పర్యటన సందర్భంగా పలువురు మత్స్యకారులు తమ పడవల రిజిస్ట్రేషన్ లేకపోవడం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై స్పందించిన చంద్రబాబు, సమస్యను పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు సూచించారు. తుపాన్ కారణంగా ఉపాధి కోల్పోయిన మత్స్యకారుల సమస్యలను కూడా పరిశీలించి పరిష్కార మార్గాలు చూపాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

ఏడుగురి మృతి.. సహాయక చర్యలపై దృష్టి

తుపాన్ సమయంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నప్పటికీ దురదృష్టవశాత్తూ ఏడుగురు ప్రాణాలు కోల్పోయారని చంద్రబాబు తెలిపారు. ఇలాంటి ప్రకృతి విపత్తుల సమయంలో ప్రజల ప్రాణాలను కాపాడటం, నష్టాన్ని తగ్గించడం ప్రభుత్వానికి అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. తుపాన్లు రావడం లేదని, ప్రభుత్వం అతిగా జాగ్రత్తలు తీసుకుంటోందని విమర్శించే విషయాలను పట్టించుకోవాల్సిన అవసరం లేదని అధికారులకు సూచించారు. ప్రజల రక్షణ, సహాయక చర్యలపైనే దృష్టి పెట్టాలని స్పష్టం చేశారు.

కేంద్ర బృందాల పర్యటన

తుపాన్ ప్రభావిత ప్రాంతాల్లో జరిగిన నష్టాన్ని పరిశీలించేందుకు కేంద్ర బృందాలు శుక్రవారం పర్యటించనున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. కేంద్ర బృందాలు క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలించి నష్టాన్ని అంచనా వేయనున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం కూడా నష్టం వివరాలను సేకరించి అవసరమైన నివేదికలను సిద్ధం చేస్తోందని వెల్లడించారు. తుపాన్ కారణంగా నష్టపోయిన రైతులు, మత్స్యకారులు, ఇతర బాధిత కుటుంబాలకు సహాయం అందించడంతో పాటు విద్యుత్ సరఫరా, నివాసాలు, మౌలిక సదుపాయాల పునరుద్ధరణను వేగవంతం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని చంద్రబాబు తెలిపారు.

టీడీపీ కంటే వైసీపీ ఎక్కువ నామినేషన్లు

ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైనప్పటి నుంచి తమ అభ్యర్థులను నామినేషన్లు వేయనివ్వడం లేదంటూ వైఎస్సార్‌సీపీ చేస్తున్న దుష్ప్రచారంలో ఏమాత్రం నిజం లేదని ఎన్నికల గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. అధికార కూటమి అడ్డంకులు సృష్టిస్తోందని, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని గగ్గోలు పెడుతున్న జగన్ నాటకాలను అధికారిక లెక్కలే బట్టబయలు చేశాయి. రాష్ట్రవ్యాప్తంగా దాఖలైన నామినేషన్ల సంఖ్యను పరిశీలిస్తే, ప్రతిపక్ష వైఎస్సార్ సీపీ అభ్యర్థులు ఏ స్థాయిలో పోటీలో ఉన్నారో, కొన్నిచోట్ల కూటమి కంటే ఎక్కువ సంఖ్యలోనే నామినేషన్లు వేసి హోరాహోరీగా రేసులో నిలిచారో స్పష్టమవుతోంది.రాష్ట్రంలోని 28 జిల్లాల్లో 9,829 ఎంపీటీసీ స్థానాలకు గానూ మొత్తం 32,095 నామినేషన్లు దాఖలయ్యాయి. ఇందులో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు ఏకంగా 12,419 నామినేషన్లు వేయగా, తెలుగుదేశం పార్టీ తరఫున 15,017 మంది నామినేషన్లు సమర్పించారు. జనసేన నుంచి 2,073, బీజేపీ నుంచి 562 నామినేషన్లు వచ్చాయి. ఇక జెడ్పీటీసీల విషయానికొస్తే.. 659 స్థానాలకు మొత్తం 2,805 నామినేషన్లు పడగా, వైఎస్సార్‌సీపీ నుంచి అత్యధికంగా 1,092 మంది పోటీలో నిలిచారు. అధికార టీడీపీ తరఫున 1,055 మంది మాత్రమే నామినేషన్లు వేయగా, జనసేన నుంచి 178, బీజేపీ నుంచి 111 మంది దరఖాస్తు చేసుకున్నారు. ప్రధాన స్థానాల్లో టీడీపీ కంటే వైఎస్సార్‌సీపీ నేతలే ఎక్కువ నామినేషన్లు దాఖలు చేయడం వారి ఫేక్ ప్రచారాన్ని బట్టబయలు చేసింది.తమ ఐదేళ్ల వైఎస్సార్‌సీపీ పాలనలో జరిగిన అక్రమాలను, దౌర్జన్యాలను గుర్తుచేసుకుంటూ ఇప్పుడు అధికార కూటమిపై బురద చల్లేందుకు ప్రయత్నిస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. 2020లో జరిగిన పట్టణ, గ్రామీణ స్థానిక పోరులో వైఎస్సార్‌సీపీ బలవంతపు ఏకగ్రీవాలతో రికార్డు సృష్టించింది. నాడు పట్టణ ప్రాంతాల్లో 20.72 శాతం స్థానాలను ఏకగ్రీవం చేసుకోగా, గ్రామీణ ప్రాంతాల్లో 24 శాతం ఎంపీటీసీలు, 19 శాతం జెడ్పీటీసీలను ప్రతిపక్షాలను బెదిరించి, భయాందోళనలకు గురిచేసి బలవంతంగా చేజిక్కించుకున్నారు. నాడు జరిగిన విధ్వంసాలు, దాడులతో గొడవలు సృష్టించి సాధించిన ఏకగ్రీవాలనే తమ గొప్ప విజయాలుగా వైఎస్సార్‌సీపీ ప్రచారం చేసుకుంది.కానీ, ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో మాత్రం ఎన్నికలు అత్యంత పారదర్శకంగా, ప్రజాస్వామ్యబద్ధంగా జరుగుతున్నాయి. ప్రతిపక్ష అభ్యర్థులకు పూర్తి స్వేచ్ఛ ఉండటం వల్లే భారీ ఎత్తున నామినేషన్లు దాఖలు కావడం సాధ్యమైంది. వైఎస్సార్‌సీపీ నేతలు ఉద్దేశపూర్వకంగానే కెమెరాల ముందు నాటకాలు ఆడుతూ, ఫేక్ వీడియోలతో నేషనల్ మీడియాను, ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారనేది ఈ అధికారిక గణాంకాలతో స్పష్టంగా నిరూపణైంది. ప్రజా క్షేత్రంలో ఎదుర్కొనే ధైర్యం లేకనే జగన్ వర్గం ఇటువంటి అసత్య ప్రచారాలను నమ్ముకుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

ఉత్తరాంధ్ర జిల్లాలను అతలాకుతలం చేసిన అర్నబ్ తుపాను

అర్నబ్ తుపాను ఉత్తరాంధ్ర జిల్లాలను అతలాకుతలం చేసింది. శ్రీకాకుళం, అల్లూరి జిల్లాలో తీవ్ర నష్టాన్ని మిగిల్చింది. నాగావళి, వంశధార ఉప్పొంగడంతో శ్రీకాకుళం జిల్లాలో అనేక గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. వందలాది ఎకరాలు నీటమునిగాయి. చేతికందిన పంట నీటిపాలైంది. అల్లూరి జిల్లాలో రోడ్లు దెబ్బతినడంతో ప్రముఖ పర్యాటక ప్రాంతాలు మూతపడ్డాయి. శ్రీకాకుళం జిల్లాలో అర్నబ్ జనజీవనాన్ని అస్తవ్యస్తం చేసింది. రెండు రోజులుగా కురిసిన వర్షాలకు టెక్కలి తహసీల్దార్ కార్యాలయం, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ రికార్డ్ రూం, స్టోర్ రూంలోకి నీరు చేరింది. పెద్దసాన మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల రక్షణ గోడపై భారీ చెట్టు కూలింది. పలాస మండలం కంబిరిగాం, బ్రాహ్మణ తర్లా వద్ద కాజ్‌వేలపై నీరు ఉధృతంగా ప్రవహిస్తోంది. మందస మండలం కుడుమసాయి, దబార్సింగి, గోపాల్ సాయి గ్రామాలకు రాకపోకలు ఇబ్బంది కలుగుతోంది. మకరజోల, కుంటికోట, అచ్యుతాపురం ప్రాంతాల్లో పంట పొలాలు నీట మునిగాయి. వజ్రపు కొత్తూరు మండలం పూండి రైల్వే అండర్ పాసేజ్ నీటమునిగి రాకపోకలు ఆగిపోయాయి.

వరి పంట నేలమట్టం

పెద్దరోకళ్లపల్లి మార్గంలో కాజ్ వేపై వరద నీటి ప్రభావంతో రాకపోకలు నిలిచిపోయాయి. ఆమదలవలస నియోజకవర్గంలో వర్షం నీరు ఉధృతంగా ప్రవహించడంతో పంట పొలాలు నీట మునిగాయి. చెట్లు విరిగిపడి విద్యుత్ స్తంభాలు దెబ్బతిన్నాయి. వంశధార ఉద్ధృతికి సరుబుజ్జిల మండలం పురుషోత్తపురం, అవధానాల చెరువు పొంగి పొర్లి దిగువన ఉన్న చవ్వాకులపేట, ఆనందపురం పొన్నంపేట, రామచంద్రపురంలో పంట పొలాలు చెరువుల్లా మారాయి. నాగావళి ఉద్ధృతికి చీమలవలస, కొత్తవలస, తమ్మయ్యపేట,కనుగులవలస, కొర్లకోట, తురకపేట, నెల్లిపర్తి ప్రాంతాల్లో వరి పంట నేలమట్టమైంది. రొట్టవలస, సవలాపురం, సుబ్బపేట, యరగాం, బొప్పడం, సరుబుజ్జిలి, నందికొండ, బూర్జ మండలంలో లక్కుపురం, అల్లేనా, భగీరథపురం, గువ్వపేట గ్రామాల్లో స్థానికులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. పొందూరు మండలంలో రెల్లిగడ్డ ఉధృతి వల్ల గోరింటా, తాడివాడ గ్రామాల్లో పంట పొలాలు ముంపునకు గురయ్యాయి. ఇచ్ఛాపురంలో బహుద నది ఉగ్రరూపం దాల్చింది. జాతీయ రహదారిపై వరద పారుతుండంతో రాకపోకలు నిలిచిపోయాయి. బహుదా పరివాహకంలోని ఈనెసుపేట, లొద్దపుట్టి, పెటూరు, జగన్నాధపురం, రాత్తకన్నా గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. ఎన్?డీఆర్?ఎఫ్? బృందాలు సహాయక చర్యలు చేపడుతున్నాయి. కొత్తూరు మండలం పెనుగోటువాడ, మాతల గ్రామాలను వంశధార చుట్టుముట్టింది. ఆ గ్రామాల ప్రజలు బయటకు రావద్దని అధికారులు హెచ్చరిక జారీ చేశారు.

అర్నబ్ తుపాను ప్రభావంతో విశాఖపట్నం జిల్లాలో విద్యుత్ వ్యవస్థకు నష్టం వాటిల్లింది. పలు ప్రాంతాల్లో విద్యుత్ స్తంభాలు, లైన్లు, ఫీడర్లు దెబ్బతిన్నాయి. జిల్లాలో మూడు 33/11 కేవీ సబ్‌స్టేషన్లు, 37 ఫీడర్లు దెబ్బతినగా అన్నింటినీ పునరుద్ధరించారు. 11 కేవీ విద్యుత్ వ్యవస్థపై తుపాను ప్రభావం ఎక్కువగా కనిపించింది. జిల్లాలో 234 ఫీడర్లు దెబ్బతినగా అన్నింటిని బాగు చేశారు. జిల్లాలో 79 గ్రామాల్లో విద్యుత్ వ్యవస్థ ప్రభావితం కాగా, 78 గ్రామాల్లో సరఫరాను పునరుద్ధరించారు. అర్నబ్ తుపాను ప్రభావంతో విశాఖ జిల్లాలో రిజర్వాయర్లు జలకల సంతరించుకున్నాయి. మేఘాద్రి గడ్డ, ముడసర్లోవ రిజర్వాయర్లు గరిష్ట స్థాయికి చేరాయి.

జలాశయాలకు పోటెత్తిన వరద

అర్నబ్ తుఫాన్ అనకాపల్లి జిల్లా రైతుల నడ్డి విరిచింది. వేలాది ఎకరాలలో పంట నష్టం జరిగింది. ఇప్పటివరకు 7వేల హెక్టాలకు పైగానే పంట నీటి మునిగినట్లు వ్యవసాయశాఖ అధికారులు తెలిపారు. మాడుగుల నియోజకవర్గంలో తుపాను ప్రభావంతో కురిసిన వర్షాలకు ఎగువ ప్రాంత గెడ్డల నుంచి జలాశయాలకు వరద పోటెత్తింది. చీడికాడ మండలం కోనాం జలాశయంలో నీటిమట్టం ప్రమాద స్థాయికి చేరడంతో నీటిని విడుదల చేశారు. పెద్దేరు జలాశయం నుంచి నీటిని దిగువకు విడిచిపెట్టారు. రైవాడ జలాశయంలో నీటిమట్టం గరిష్ఠ స్థాయికి చేరింది. అల్లూరి సీతారామరాజు జిల్లాలో తుపాను ధాటికి రోడ్లు దెబ్బతిన్నాయి. అరకు నియోజకవర్గం పిరిబంధ గ్రామానికి వెళ్లే రోడ్డు కోతకు గురైంది. కరకవలస సమీపంలో కొండ చరియలు పడి కేటికి జలపాతానికి వెళ్లే మార్గం మూసుకుపోయింది. అనంతగిరి, డుంబ్రిగూడ, పెదబయలు మండలాల్లోనూ రోడ్లు దెబ్బతిన్నాయి. నిర్మాణ దశలో ఉన్న రహదారులు కొట్టుకుపోయాయి. అరకు–విశాఖ ఘాట్‌రోడ్ ప్రమాదకరంగా మారింది. గాలికొండ సమీపంలో రోడ్డు జారిపోయింది. అరకు మీదుగా విశాఖ వెళ్లే రహదారిని మూసివేశారు. అరకు–నుంచి విశాఖ వెళ్లాలంటే పాడేరు మీదుగా సుమారు 60కిలోమీటర్లు అదనంగా ప్రయాణించాల్సిన పరిస్థితి ఏర్పడింది. తుపాన్ కారణంగా ముంచంగిపుట్టు మండలంలోని జోలాపుట్ జలాశయం ప్రమాదకర స్థాయికి చేరింది. 30వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేయడంతో మచ్‌ఖండ్ జల విద్యుత్ కేంద్రంలోకి నీరు చేరింది. అల్లూరి జిల్లా వ్యాప్తంగా పర్యాటక ప్రదేశాలు ప్రమాదకరంగా మారాయి. హుకుంపేట మత్స్యగుండం, జి.మాడుగుల కొత్తపల్లి వాటర్ ఫాల్స్, డుంబ్రిగుడ, చాపరాయి జలపాతం, తారాబు పెదబయలు జలపాతం సహా ఇతర జలపాతాలన్నీ ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. పాడేరు మండలం పరదానిపుట్టువాగు పొంగడంతో 3 రోజులుగా రాకపోకలు నిలిచిపోయాయి.

నిలిచిన రాకపోకలు

విజయనగరం జిల్లా రేగిడి మండలంలోని ఆకులలోవగడ్డ పొంగి రేగిడి గ్రామాన్ని వరద చుట్టు ముట్టింది. గ్రామంలోని కార్యాలయాలను ముంచేసింది. సంతకవిటి మండలంలో సాయన్నగడ్డ, రెల్లిగడ్డలు వరద పోటెత్తడంతో వందలాది ఎకరాలు నీటి మునిగాయి. సిరిపురం వద్ద రెల్లిగడ్డ పొంగడంతో సంతకవిటి, పొందూరు మండలాలకు మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. వంగర మండలంలో సువర్ణముఖి, వేగావతి నదుల ఉద్ధతి వల్ల కొండచాకరాపల్లి గ్రామంలో వందలాది ఎకరాలు నీటి మునగాయి. విజయనగరంలోని పలు కాలనీలు నీట మునిగాయి. పెద్ద చెరువుకి భారీ వరద చేరడంతో దిగువన ఉన్న లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. నాయుడు కాలనీ, వినాయక నగర్, పద్మావతి నగర్‌లోని పలు ఇళ్లల్లోకి వర్షపు నీరు చేరింది. పార్వతీపురం మన్యం జిల్లాలో జలాశయాలు నిండుకుండలా మారాయి. పాచిపెంట మండలం పెద్దగెడ్డ జలాశయానికి వరద పోటెత్తింది. అర్నబ్ తుఫాను కారణంగా సాలూరు మండలంలో రైతులు తీవ్రంగా నష్టపోయారు. బొప్పాయి, అరటి సహా ఇతర పంటలు దెబ్బతిన్నాయి. చేతికందే సమయంలో పంటలు నేలపాలు కావడంతో కౌలు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సాలూరులో వేగవతి ఉధృతి కారణంగా లోతట్టు ప్రాంతాల్లో ఇళ్లలోకి నీరు చేరింది. రాత్రంతా నిద్రలేకుండా గడిపామని, ఇంట్లో సామగ్రి తడిసి పాడైందని బాధితులు చెబుతున్నారు. జిల్లా కేంద్రం పార్వతీపురం పట్టణంలో రెండు రోజులుగా కురిసిన వర్షాలకు లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. తుపాన్ వల్ల జిల్లాలో రాకపోకలకు అంతరాయం కలిగింది. పాలకొండ–సీతంపేట మార్గంలో గుడిగడ్డ ఉప్పొంగి రాకపోకలు స్తంభించాయి. పాలకొండ మండలంలోని రావాడిగడ్డ, జంపర్ కోటగడ్డ, ఒనిగడ్డలు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. బీపీ.రాజుపేట, తప్పటపల్లి, బాసురు ప్రాంతాల్లో వందలాది ఎకరాల్లో వరి పంట ముంపునకు గురైంది.

తుపాను బాధితులకు అండగా నిలవండి

-మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ... 'గ్రామ, వార్డు సచివాలయాల నిర్వీర్యం, వాలంటీర్ల వ్యవస్థ రద్దు ప్రభావం తుపాను సహాయక చర్యలపై స్పష్టంగా కనిపిస్తోంది. ప్రభుత్వం విపత్తులను ఆదాయ వనరుగా మార్చుకోవాలనుకుంటోంది' అని విమర్శించారు. సోనా మసూరి బియ్యం ధర కేజీ రూ.90 దాటిందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వంలోని కీలక నేతలే బియ్యం ధరల పెరుగుదలకు కారణమని ఆరోపించారు. 'మంత్రి పయ్యావుల వియ్యంకుడు సహా టీడీపీ నేతలు బియ్యాన్ని మార్కెట్లోకి రానీయకుండా బ్లాక్ చేసి, ఎక్స్‌పోర్టు చేస్తున్నారు. విపత్కర పరిస్థితుల్లోనూ బియ్యం మాఫియాను ప్రోత్సహిస్తున్నారు' అని జగన్ వ్యాఖ్యానించారు. తుపాను కారణంగా వరి, ఆక్వా, పండ్ల తోటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని, ఈ క్లిష్ట సమయంలో బాధితులకు తోడుగా నిలవాలని పార్టీ శ్రేణులకు సూచించారు. ధాన్యం సేకరణలో రైతులకు అండగా ఉంటూ, ప్రతి గింజనూ ప్రభుత్వం కొనుగోలు చేసేలా ఒత్తిడి తీసుకురావాలని జగన్ స్పష్టం చేశారు.

పోకిరిలపై బ్రహ్మాస్త్రం ఫోక్సో చట్టం.... తస్మత్ జాగ్రత్త....

మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ

మచిలీపట్నం,అక్టోబర్ 28(మీ వార్త ప్రతినిధి)
18 సంవత్సరాల లోపు ఆడపిల్లలను ఏ రకంగా నైనా వేధించే వారిపై కఠినమైన షర్టు విధించే బ్రహ్మ అస్త్రం ఫోక్సో చట్టం అని మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకశెట్టి బాలాజీ అన్నారు. నేరం నిరూపణ అయితే ఈ చట్టం ద్వారా కఠిన జైలు శిక్షలు జరిమాన లు ఉన్నాయని, జిల్లా జడ్జి స్థాయి గల న్యాయమూర్తి కేసు విచారణ చేస్తున్నారని, ఈ కోర్టు కోసం ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ని కూడా నియమించారని బాలాజీ తెలియజేశారు.
వేమూరి వెంకటసుబ్బయ్య కుదరవల్లి సీతారామయ్య మరియు వేమూరి వెంకట రమేష్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం మచిలీపట్నం షార్కి గర్ల్స్ హాస్టల్లోని విద్యార్థినిలకు 40 వేల రూపాయలు ఖరీదు చేసే నూతన దుస్తులను పంపిణీ చేశారు.
ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ తల్లిదండ్రులు లేని మరియు నిరుపేదలు ఎక్కువగా ఉన్న గర్ల్స్ హాస్టల్లో వేమూరి చారిటబుల్ ట్రస్ట్ నూతన దుస్తులు అందించడం ద్వారా సేవా పరిధి పెంచుకోవడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా గర్ల్స్ హైని హాస్టల్లో ఎస్టీ కులానికి చెందిన ఒక విద్యార్థిని అవినిగడ్డ ఫైర్ ఆఫీసర్ సుధాకర్ తన జీ తంలో నుంచి డబ్బు ఖర్చు పెట్టి చదివించడం అభినందనీయమని బాలాజీ అన్నారు. ఆడపిల్లలు అప్రమత్తంగా ఉండాలని, ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు దగ్గరలోని పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని బాలాజీ అన్నారు. ఆడపిల్లలు సెల్ ఫోన్ లకు టీవీలకు, అపరిచితులకు దూరంగా ఉండాలని సూచించారు.
వేమూరి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా గాంధీ విద్యాలయంలో, మదర్స స్కూల్ లో, షార్కకీ గరల్స్ హాస్టల్లో 40 వేల రూపాయలతో నూతన అందజేస్తామని ట్రస్ట్ చైర్మన్ వేముల రమేష్ తెలియజేశారు తమ ట్రస్టు విద్యార్థులకు ముఖ్యంగా పేద విద్యార్థులకు చదువుకోవడానికి సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. వెలుగు ఫౌండేషన్ అధ్యక్షులు చందమామ బాబు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ప్రతిరోజు దినపత్రిక చదవటం అలవాటు చేసుకోవాలని పుస్తక పట్నం ద్వారా విజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వేమూరి రత్నగిరి, మాజీ కౌన్సిలర్ బొక్క నాంచారయ్య న్యాయవాది మాటూరి రాజేష్,నాగేశ్వర స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ ధర్మరాజు, హాస్టల్ వార్డెన్ మణి మార్టిన్, కరస్పాండెంట్ మార్టిన్ లూథర్, సింగ్ తదితరులు పాల్గొన్నారు. తమకు నూతన దుస్తులు అందజేసినందుకు వేమూరి చారిటబుల్ ట్రస్ట్ కు విద్యార్థినిలు ధన్యవాదాలు తెలియజేశారు

కూటమి ప్రభుత్వం చంద్రబాబు అరాచకాలపై తిరుగుబాటు చెయ్యాలి..

స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి ఓటుతో తగిన బుద్ధి చెప్పాలి

జి.మాడుగుల మండలంలో జోరుగా ఎన్నికల ప్రచారం

ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న పాడేరు శాసన సభ్యులు, వైఎస్ఆర్సిపి జిల్లా పార్టీ అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు గారు.





జి మాడుగుల (మీ వార్త ప్రతినిధి) జి.మాడుగుల మండలం కుంబిడిసింగి పంచాయితీ వెన్నెల గ్రామంలో ఏడు వీధుల్లో మరియు జి.మాడుగుల మండల కేంద్రం సంతబయలు, పి.జి మాడుగుల గ్రామాల్లో పాడేరు శాసన సభ్యులు, జిల్లా పార్టీ అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు పర్యటించి జోరుగా ఎన్నికల ప్రచారం చేపట్టారు, నవంబర్ 5వ తేదీన జరిగే ఎన్నికల పోలింగ్ లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు జడ్పీటీసీ అభ్యర్థిని ఐసారం మహేశ్వరి, ఎంపీటీసీ అభ్యర్థి తలారి వెంకట రమణ. జి మాడుగుల సెగ్మెంట్ -× అభ్యర్థి కిముడు రాంబాబు, సెగ్మెంట్ -×× అభ్యర్థి మత్స్యరాస విజయలక్ష్మి నీ రెండు గుర్తులు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. శాసన సభ్యులు గ్రామ ప్రజలతో మాట్లాడుతూ కూటమి నాయకులు ప్రచారానికి వచ్చి కల్లబుల్లి మాయమాటలు చెప్పి మభ్యపెట్టి ఏదో ఆశా చూపిస్తారనీ ,దయచేసి ఎవ్వరు నమ్మొద్దునీ,కూటమి ప్రభుత్వం చేసిన మోసాలు, అరాచకాలు ప్రతి ఒక్కరూ గుర్తుపెట్టుకుని నవంబర్ 5 తేదీన జరిగే పోలింగ్ లో కూటమి పార్టీకి ఓటుతో బుద్ధిచెప్పాలని ప్రజలకు కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నుర్మాని మత్యకొండం నాయుడు, సీనియర్ నాయకులు ఐసారం హనుమంత రావు, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు గబ్బిడి శేఖర్,కోరభూ కొండబాబు, కుంతురు సింహాచలం, మత్యరాస కూర్మన్ రాజు, పాంగి మహాలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

టిడిపి, జనసేన మధ్య ప్రధాన పోటీ



జి మాడుగుల (మీ వార్త ప్రతినిధి) నవంబర్ 5న జరిగే సార్వత్రిక ఎన్నికలలో విజయమే లక్ష్యంగా పలు పార్టీలు పోటీ పడుతున్న, ప్రధాన పార్టీలైన కూటమి పార్టీ తెలుగుదేశం జనసేన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ, తో పాటు వామపక్ష పార్టీలైన సిపిఐ, సిపిఎం, స్వతంత్ర అభ్యర్థులు, జడ్పిటిసి, ఎంపీటీసీ, స్థానాలకు బరిలో నిలుస్తున్నారు.. ఈ స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రధాన పోటీ కూటమి పార్టీ అయిన (టిడిపి జనసేన)మరియు వైసిపి పార్టీల మధ్య ప్రధాన పోరు. అందుకు భిన్నంగా కూటమి పార్టీలైన టీడీపీ జనసేన మధ్య ప్రధాన పోటీ నెలకొంటే .జిమాడుగుల మండలం సోలభం పంచాయతీ ఎంపీటీసీ స్థానానికి, గాను నలుగురు అభ్యర్థులు పోటీలో దిగగా, ఒకరు వైసీపీ నుంచి, మరొకరు స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలవగా ,కూటమి పార్టీ నేతలు అయిన ఇరువురికి జనసేన నుంచి ఒకరికి ,టిడిపి నుంచి ఒకరికి, పార్టీ అధిష్టానం బీఫామ్ అందజేయడంతో ప్రధాన పోటీ కూటమి నేతల మధ్యనే నెలకొని ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. కూటమి పార్టీ అయినా జనసేన టిడిపి పార్టీ నుంచి పొత్తులో భాగంగా కూటమి అభ్యర్థి ఎక్కడ నిలుచున్న ఒకరికి మాత్రమే బరిలో నిలుస్తారు. కానీ దానికి భిన్నంగా సొలబం పంచాయతీలో జనసేన పార్టీ నుంచి సుమిత్ర రెగం కు, గాజు గ్లాస్ గుర్తు, కొండపల్లి మల్లమ్మ కి సైకిల్ గుర్తు కేటాయించారు. దీంతో ఈ పంచాయతీలో కూటమి పార్టీలోనే పోటీయా లేక ,కూటమి పార్టీకి వైసిపి పార్టీకి పోటీయా అని పంచాయతీ ప్రజలు ఎదురుచూస్తున్నారు.. పొత్తులో భాగంగా ఒక అభ్యర్థికి మాత్రమే బీఫామ్ ఇవ్వాల్సిన పార్టీ అధిష్టానం ఇరువురు పార్టీల అభ్యర్థులకు బీఫామ్ ఎలా ఇచ్చిందని, గుసగుసలాడుతున్నారు. ఏది ఏమైనా ఈ సెగ్మెంట్లో వైసిపి పార్టీ గెలుస్తుందా, కూటమి పార్టీల నేతలు గెలుస్తారా అనేది ఎదురుచూడాల్సిన విషయం

35వ వార్డు అభివృద్ధే లక్ష్యంగా ఇండిపెండెంట్ అభ్యర్థి లంకపల్లి రవి ప్రసాద్

బ్యాట్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని విజ్ఞప్తి

జగ్గయ్యపేట, అక్టోబర్ 29 (తెలుగురాష్ట్రం విలేకరి): జగ్గయ్యపేట మున్సిపాలిటీ 35వ వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలనే సంకల్పంతో స్వతంత్ర కౌన్సిలర్ అభ్యర్థి లంకపల్లి రవి ప్రసాద్ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. వార్డులోని ప్రజలను నేరుగా కలుసుకుంటూ, వారి సమస్యలను తెలుసుకుంటూ, అభివృద్ధి ప్రణాళికలను వివరిస్తూ ప్రజల మద్దతును కోరుతున్నారు. పదవి కోసం కాకుండా ప్రజలకు సేవ చేయాలనే ఆశయంతో ఎన్నికల బరిలోకి దిగానని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడమే తన ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

ఎర్రకాలువ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత
35వ వార్డు పరిధిలోని ఎర్రకాలువ అభివృద్ధి, కాలువ పరిసరాల పరిశుభ్రత, మురుగునీటి సమస్యల పరిష్కారం, నీటి నిల్వలు మరియు పారుదల సమస్యల నివారణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలనే లక్ష్యాన్ని రవి ప్రసాద్ ముందుంచుతున్నారు. సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ అవసరమైన అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు సమర్పించి, వాటి అమలుకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. వార్డులో రహదారుల మరమ్మతులు, అవసరమైన చోట కొత్త రహదారుల నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, స్వచ్ఛమైన తాగునీటి సరఫరా, వీధి దీపాల ఏర్పాటు, క్రమబద్ధమైన చెత్త సేకరణ, పారిశుధ్య నిర్వహణ వంటి మౌలిక సదుపాయాలపై దృష్టి సారిస్తానని రవి ప్రసాద్ తెలిపారు. వర్షాకాలంలో నీరు నిలిచే ప్రాంతాలను గుర్తించి పరిష్కార చర్యలకు కృషి చేయడం, ప్రజలకు ఇబ్బందులు కలిగించే సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడం తన కార్యాచరణలో భాగమని పేర్కొన్నారు.



పేదలు, వృద్ధులు, మహిళలు, యువత సంక్షేమమే ధ్యేయం
ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలు, వృద్ధులు, మహిళలు, యువత ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, అర్హులైన వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా సహకరించడమే తన ప్రజాసేవలో ముఖ్యమైన అంశమని రవి ప్రసాద్ తెలిపారు. యువతకు ఉపాధి, నైపుణ్యాభివృద్ధి అవకాశాలపై సమాచారం అందించడం, ప్రజలకు అవసరమైన ప్రభుత్వ సేవలను పొందడంలో సహాయం చేయడం, వార్డు ప్రజల ఫిర్యాదులను నమోదు చేసి వాటి పరిష్కారాన్ని పర్యవేక్షించడం వంటి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తానని చెప్పారు.

తండ్రి దేశసేవ స్ఫూర్తితో ప్రజాసేవలోకి



తన తండ్రి మేజర్ లంకపల్లి గాబ్రియేల్ భారత సైన్యంలో అందించిన సేవలు తనకు గొప్ప స్ఫూర్తి అని రవి ప్రసాద్ పేర్కొన్నారు. దేశం కోసం అంకితభావంతో పనిచేసిన తండ్రి స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని, తన ప్రాంత ప్రజలకు సేవ చేయాలనే ఆశయంతో ముందుకు వచ్చానని తెలిపారు. ప్రజల మధ్య ఉంటూ, వారి సమస్యలను తన సమస్యలుగా భావించి, పరిష్కారం కోసం నిరంతరం కృషి చేసే ప్రజాప్రతినిధిగా నిలవాలనేదే తన సంకల్పమని వివరించారు. తన ఎన్నికల గుర్తు బ్యాట్ గుర్తుకు ఓటు వేసి, తనకు భారీ మెజారిటీతో విజయం అందించాలని వార్డు ప్రజలను విజ్ఞప్తి చేశారు. ప్రజలు అందించే ప్రతి ఓటును ఒక బాధ్యతగా భావించి, వారి నమ్మకానికి అనుగుణంగా పనిచేస్తానని తెలిపారు.

"కుండ గుర్తు...కు ఓటేయండి ,

అభ్యర్థి చాట్రాతి ప్రసాద్ .



జీలుగుమిల్లి(మీ వార్త ప్రతినిధి) రానున్న నవంబర్ 05వ తేదీ జరిగే స్థానిక సంస్థల ఎన్నికలలో మండల కేంద్రం జీలుగుమిల్లి నుండి స్వతంత్ర ఎంపీటీసీ అభ్యర్థిగా తాను పోటీ చేస్తున్నట్లు, తన ఎన్నికల గుర్తు కుండ గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని సీనియర్ నాయకులు చాట్రాతి ప్రసాద్ జీలుగుమిల్లి ప్రజలను కోరారు. గురువారం స్థానిక శ్రీ జగదాంబ అమ్మవారిని దర్శించుకుని ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. అనంతరం ప్రసాద్ మాట్లాడుతూ తనకు పదవులు ముఖ్యం కాదని, చాలాకాలం తర్వాత జీలుగుమిల్లి ఎంపీటీసీ స్థానం జనరల్ కు దక్కిందన్నారు. ఈ ఎన్నికల్లో తనని గెలిపిస్తే ప్రజల కష్టసుఖాల్లో పేదలందరికీ తోడుగా ఉంటూ గ్రామ అభివృద్ధికి తోడ్పడుతానన్నారు. జీలుగుమిల్లిలో ప్రభుత్వ ఆసుపత్రికి, స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలకు, మెరిట్ విద్యార్థులకు స్కాలర్షిప్ లు, అందించి గ్రామంపై తనకున్న మమకారాన్ని, ప్రేమను ఇప్పటికి చాటుకున్నానని అన్నారు. అంతేకాకుండా గ్రామంలో చేపట్టి ప్రతి ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తన కుటుంబం ఎంతో చేయుతనిచ్చిందని గుర్తు చేశారు. తనకు ఎంపీటీసీగా అవకాశం కల్పిస్తే మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలుస్తానని ప్రసాద్ తెలిపారుల విజ్ఞత కలిగిన జీలుగుమిల్లి ప్రజలు ఎంపీటీసీగా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బుగ్గల శివరాం, గుజ్జు ప్రసాద్, కోలా లక్ష్మణ్, కొండపల్లి ప్రసాద్, కోర్ల రామయ్య తదితరులు పాల్గొన్నారు ..

భారీ వర్షాల నేపథ్యంలో పంట పొలాల పరిశీలన

మండల వ్యవసాయ అధికారి బి గాయత్రి





జి మాడుగుల (మీ వార్త ప్రతినిధి) అర్నబ్ తుఫాను ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో జి. మాడుగుల మండలం సొలబం పంచాయతీ, కుడ్డంగి గ్రామంలో మండల వ్యవసాయ అధికారి బి. గాయత్రి,. విహెచ్ఎ జర్సింగి కృష్ణారావు,.ఐూజచీఖీ ఏపీ సీఎన్ఎఫ్ సిబ్బంది రామలింగం, జువ్వాడి కృష్ణారావు. ఐ సి ఆర్ పి మరియు రైతులు కలిసి పంట పొలాలను పరిశీలించి రైతులకు పలు సూచనలు, సలహాలు అందించారు. మండలంలో కురిసిన వర్షాల కు వరి, రాగులు, సామలు, రాజ్మా, నైజర్, పసుపు, మొక్కజొన్న తదితర పంటల పెరుగుదలకు, దిగుబడుల పెంపునకు ఉపయోగకరమని తెలిపారు. అయితే వరి పొలాల్లో అధికంగా నీరు నిల్వ ఉండకుండా కాలువల ద్వారా బయటకు పంపించాలని సూచించారు. వరి తదితర పంటల్లో తెగుళ్ల లక్షణాలు కనిపిస్తే వెంటనే వ్యవసాయ అధికారులను సంప్రదించి తగిన సస్యరక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. రైతులు వ్యవసాయ మెళకువలు పాటిస్తూ పంటలను సంరక్షించుకోవాలని, ఏవైనా సమస్యలు ఎదురైతే తమ రైతు సేవా కేంద్రంలోని సిబ్బందిని లేదా మండల వ్యవసాయ అధికారిని సంప్రదించాలని సూచించారు.

రైతులకు ముఖ్య సూచన:
వరి కోత దశలో ఉన్న సమయంలో ,రైతులు వర్షాల వల్ల గింజలు మొలకెత్తకుండా నివారించుటకు 5% ఉప్పు ద్రావణం (100 లీటర్ల నీటిలో 5 కిలోల ఉప్పు కలిపి)లి పిచికారీ చేయాలని సూచించారు. దీనివల్ల వరి కంకుల్లో గింజలు మొలకెత్తే సమస్యను అరికట్టవచ్చని తెలిపారు.

పాడేరు- జి మాడుగుల రహదారి బంద్

సంత బయలు వద్ద అప్రోచ్ రోడ్డు కొట్టుకుపోవడం పోవడంతో రహదారి మూసివేత

యుద్ధ ప్రాతిపదికన మరమ్మతు చేపట్టిన అధికారులు





జి.మాడుగుల (మీ వార్త ప్రతినిధి) ఆర్నబ్ తుఫాన్ నేపథ్యంలో భారీ వర్షాలకు జి.మాడుగుల మండలంలోని సంతబయలు వద్ద జాతీయ రహదారిపై నిర్మాణంలో ఉన్న వంతెన అప్రోచ్ రోడ్డు కొట్టుకుపోవడంతో పాడేరు-- జి మాడుగుల,చింతపల్లి ప్రధాన మార్గంలో రాకపోకలు స్తంభించాయి. దీంతో ఈ మార్గంలో ప్రయాణించే వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సమాచారం అందుకున్న అధికారులు వెంటనే, రెవెన్యూ, పోలీస్ , హైవే సిబ్బంది వెంటనే,స్పందించి మరమ్మతు పనులు చేపట్టారు. ఉదయం నుంచి , సీఐ లక్ష్మణరావు, ఎస్సై సాయిరాం పడల్, తదితరులు సంతబయలు వద్దే ఉండి పనులను పర్యవేక్షిస్తున్నారు. రహదారిని వీలైనంత త్వరగా పునరుద్ధరించేందుకు యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టారు. వర్షాలు కొనసాగుతుండటంతో మరమ్మతు పనులకు ఆటంకాలు ఎదురవుతున్నప్పటికీ అధికారులు పనులను ముమ్మరం చేశారు.. రహదారిని త్వరగా పునరుద్ధరించేందుకు చర్యలు చేపడుతున్నారు. పాడేరు--చింతపల్లి ప్రధాన మార్గం కావడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా పనులు పూర్తి చేయడమే లక్ష్యంగా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. రహదారి సురక్షితంగా మారే వరకు వాహనదారులు సహకరించాలని అధికారులు కోరుతున్నారు.

శాంతిభద్రతల పరిరక్షణకు ముందస్తు చర్యలు

ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరూ పాటించాలి





ఏలూరు మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఏలూరు 2 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఏలూరు 2 టౌన్ ఇన్స్పెక్టర్ శ్రీ అశోక్ కుమార్ యొక్క ఆధ్వర్యంలో పోలీసుల ఫ్లాగ్ మార్చ్
రానున్న ఏలూరు మున్సిపల్ ఎన్నికలను ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించడంతో పాటు, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ఏలూరు టూ టౌన్ పోలీసుల ఆధ్వర్యంలో నగరంలోని పలు ప్రాంతాల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.

ఏలూరు జిల్లా ఎస్పీ శ్రీ కె. ప్రతాప్ శివ కిషోర్, ఐపీఎస్ వారు ఏలూరు డీఎస్పీ శ్రీ రెడ్డి శ్రవణ్ కుమార్ ఆదేశాల మేరకు ఏలూరు టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చాపల ధూమ్ సెంటర్, గన్ బజార్, చూడు దెబ్బ, పెన్షన్ లైన్, పాముల దెబ్బ, లంక పేట తదితర ప్రాంతాల్లో పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.
ఈ సందర్భంగా ఏలూరు టూ టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీ అశోక్ కుమార్ మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమావళిని తప్పనిసరిగా పాటించాలని సూచించారు.
ప్రజలు ఎలాంటి భయం, ఒత్తిడికి గురికాకుండా తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా పోలీస్ శాఖ తగిన భద్రతా చర్యలు చేపడుతోందని తెలిపారు.
ఎన్నికల సమయంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడవద్దని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.
ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలని ఇన్స్పెక్టర్ కోరారు.

తుఫాన్ బాధిత దళిత కుటుంబాలను ఆదుకోవాలి

దళిత జేఏసీ నాయకులు



రాజోలు, అక్టోబర్ 29 :రాజోలు నియోజకవర్గంలో ఆర్నాబ్ తుఫాన్ బాధిత దళిత కుటుంబాలను తక్షణమే ఆదుకోవాలని రాజోలు నియోజకవర్గ దళిత సంఘాల జేఏసీ నాయకులు రాజోలు తాసీల్దార్ మల్లేశ్వరరావు కు మెమోరాండం ఇచ్చారు. ఈ మేరకు గురువారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమజిల్లా రాజోలు తాసీల్దార్ కార్యాలయం ఎదుట దళిత జేఏసీ నాయకులు మాట్లాడుతూ రాజోలు నియోజకవర్గంలో ఆర్నాబ్ తుఫాన్ బీభత్సం వల్ల దళిత కుటుంబాలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, ఇబ్బందులను ఎదుర్కొంటున్న ప్రతీ దళిత కుటుంబానికి 50 కేజీల బియ్యం, నిత్యావసర వస్తువులతో పాటుగా 10,000/- రూపాయిలు ఇవ్వాలని, ఈ విషయాలను వెంటనే ఉన్నతాధికారుల ద్వారా ప్రభుత్వానికి తెలియచేయ్యాలని లిఖితపూర్వకంగా రాజోలు తాసీల్దార్ కు మెమోరాండం ఇచ్చినట్లు తెలిపారు. బియ్యం రేట్లు, నిత్యావసర వస్తువుల రేట్లు విపరీతంగా పెరిగిపోతున్న తరుణంలో ఆర్నాబ్ తుఫాన్ దళిత కుటుంబాల జీవన మనుగడను దెబ్బతీసిందని, వెంటనే ప్రభుత్వం స్పందించి తుఫాన్ బాధిత దళిత కుటుంబాలను ఆదుకోవడానికి చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా నియోజకవర్గ దళిత సంఘాల జేఏసీ నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి జిల్లా గౌరవాధ్యక్షులు దేవ రాజేంద్రప్రసాద్, దళిత చైతన్య వేదిక వ్యవస్థాపకులు బత్తుల మురళీకృష్ణ, నియోజకవర్గ దళిత సంఘాల కోఆర్డినేటర్ తోటే ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

జీలుగుమిల్లిలో జోరందుకున్న కూటమి అభ్యర్థుల ప్రచారం,





జీలుగుమిల్లి, (మీ వార్త ప్రతినిధి) జీలుగుమిల్లి మండల కేంద్రంలో కూటమి పార్టీల ఎంపీటీసీ, జడ్పీటీసీ అభ్యర్థుల ఎన్నికల ప్రచారం జోరందుకుంది. రానున్న ఎన్నికల్లో విజయం సాధించడమే లక్ష్యంగా కూటమి నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా జీలుగుమిల్లి ఎంపీటీసీ అభ్యర్థిని కారం సుజాత, జడ్పీటీసీ అభ్యర్థిని కుంజా నాగమణి గురువారం ఇంటింటా పర్యటిస్తూ ఓటర్లను కలుసుకున్నారు. జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్, టీడీపీ మండల అధ్యక్షుడు సుంకవల్లి సాయికృష్ణ, జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము ఆధ్వర్యంలో ఈ ప్రచార కార్యక్రమం సాగింది. ముందుగా స్థానిక గ్రేస్ మందిర్ వ్యవస్థాపకులు పాస్టర్ యాజ్రా శాస్త్రి నివాసానికి వెళ్లి కూటమి అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు. ప్రచారంలో భాగంగా కూటమి నాయకులు, అభ్యర్థులు ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను పలకరిస్తూ వారి సమస్యలను తెలుసుకున్నారు. రానున్న ఎన్నికల్లో తమకు మద్దతు తెలిపి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. గ్రామాల అభివృద్ధి, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, స్థానిక సమస్యల పరిష్కారం వంటి అంశాలను ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగారు. కూటమి తరఫున పోటీ చేస్తున్న ఎంపీటీసీ అభ్యర్థిని కారం సుజాత, జడ్పీటీసీ అభ్యర్థిని కుంజా నాగమణి ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ ప్రజల అవసరాలను గుర్తించి, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇవ్వడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజలతో నిరంతరం సంబంధాలు కొనసాగిస్తూ, వారి సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఎన్నికల్లో ప్రజల మద్దతు కోరుతూ ప్రతి ఓటరును వ్యక్తిగతంగా కలుసుకోవడంపై దృష్టి సారించినట్లు చెప్పారు. మండల కేంద్రంలో సాగిన ఇంటింటి ప్రచారంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొని అభ్యర్థులకు మద్దతుగా ఓటర్లను కలుసుకున్నారు. ఎన్నికల తేదీ సమీపిస్తున్న నేపథ్యంలో ప్రచార కార్యక్రమాలను మరింత విస్తృతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు కార్యాచరణ రూపొందిస్తున్నారు. జీలుగుమిల్లిలో కూటమి అభ్యర్థుల ప్రచారం రోజురోజుకూ ఊపందుకుంటుండటంతో స్థానికంగా ఎన్నికల సందడి నెలకొంది. ఈ ప్రచారంలో నాయకులు ఉండవల్లి సోమ సుందరం. గద్దె సుబ్రమణ్యం. పసుపులేటి ప్రసాద్, కోల మధు, చిర్రి శ్రీను, ఉలవల శివ, డేవిడ్ రాజు, బాబు తదితరులు పాల్గొన్నారు..

ఎం. నీట్టపుట్టులో 104 ఆరోగ్య రథం ద్వారా వైద్య శిబిరం





జి మాడుగుల(మీ వార్త ప్రతినిధి) జి మాడుగుల మండలంలోని ఎం. నీట్టపుట్టులో గురువారం 104 ఆరోగ్య రథం ద్వారా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో గ్రామస్థులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి ఆరోగ్య పరిస్థితిని పరిశీలించారు. 104 ఆరోగ్య రథంలో మొత్తం 41 రకాల రక్త పరీక్షలు ఉచితంగా చేస్తున్నట్లు వైద్య సిబ్బంది తెలిపారు. వీటితో పాటు శరీర ఆరోగ్య స్థితిని తెలుసుకునేందుకు అవసరమైన పరీక్షలు నిర్వహిస్తున్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవలను చేరువ చేయడం, ప్రాథమిక దశలోనే ఆరోగ్య సమస్యలను గుర్తించి తగిన చికిత్స పొందేలా ప్రోత్సహించడం ఈ శిబిరం ముఖ్య ఉద్దేశమని సిబ్బంది తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అవసరమైన పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఆరోగ్య సమస్యలు ఉన్నవారు నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి. కిషోర్, ఎంఎల్హెచ్పీ పి. జ్యోతి, ల్యాబ్ టెక్నీషియన్ రాజు పడాల్, హెచ్ఏ శోభన్, డ్రైవర్ రమేష్, డీఈఓ బి. సాయి, ఏఎన్ఎం దేవి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

గొల్లపల్లి డేవిడ్ రాజు సోదరుడు ప్రకాష్ మృతి

పార్థివదేహానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి, డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు





అమలాపురం, మీ వార్త ప్రతినిధి, అక్టోబర్,29
అమలాపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (అముడా) మాజీ చైర్మన్ గొల్లపల్లి డేవిడ్ రాజు అన్నయ్య గొల్లపల్లి ప్రకాష్ (71) మంగళవారం రాత్రి గుండెపోటుతో కొత్తపేటలోని తన స్వగృహంలో కన్నుమూశారు. ఆయన మరణవార్త తెలుసుకున్న వైఎస్సార్సీపీ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి, ప్రముఖ వ్యాపారవేత్త, జాతీయ సేవా పురస్కార గ్రహీత డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు వెంటనే కొత్తపేటకు చేరుకున్నారు.
ఈ సందర్భంగా ప్రకాష్ పార్థివదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సోదరుడిని కోల్పోయి దుఃఖంలో ఉన్న గొల్లపల్లి డేవిడ్ రాజును పరామర్శించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారిని ఓదార్చి మనోధైర్యాన్ని కల్పించారు.

ప్రకాష్ మృతి తీరని లోటు: చిర్ల జగ్గిరెడ్డి
ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి మాట్లాడుతూ.. గొల్లపల్లి ప్రకాష్ ఎంతో మృదుస్వభావి అని, అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ మంచిమనిషిగా గుర్తింపు పొందారని పేర్కొన్నారు. అలాంటి వ్యక్తి మరణించడం ఎంతో బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రకాష్ మృతి ఆయన కుటుంబ సభ్యులకే కాకుండా తమకు కూడా తీరని లోటని అన్నారు. మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు మరోసారి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

అలాగే డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు కూడా ఈ సందర్భంగా గొల్లపల్లి కుటుంబ సభ్యులను పరామర్శించి తన సానుభూతిని తెలియజేశారు.

పలువురి పరామర్శ
గొల్లపల్లి డేవిడ్ రాజును పరామర్శించిన వారిలో వైఎస్సార్సీపీ రామచంద్రపురం నియోజకవర్గ పరిశీలకుడు కర్రి నాగిరెడ్డి, కొత్తపేట మాజీ ఎంపీపీ మార్గాని గంగాధరం, కాకినాడ డీసీసీబీ బ్యాంకు డైరెక్టర్ బండారు రాజా, వైఎస్సార్సీపీ రాష్ట్ర మాజీ కార్యదర్శి ముదునూరి వెంకటేశ్వరరావు, వైఎస్సార్సీపీ కొత్తపేట మండల అధ్యక్షుడు ముత్యాల వీరభద్రరావు, వెత్సా శ్రీనివాస్, కొపనాతి శ్రీను, ఎరుకొండ గణేష్, నార్ని వీరబాబు, నార్ని సెంథిల్ కుమార్, గొల్లపల్లి కిరణ్, కుడుపూడి శివ, పాకా శ్రీను (పాస్టర్), పాకా దుర్గాప్రసాద్, గేదెల శ్రీను తదితరులు ఉన్నారు.

అర్నాబ్ తుఫాన్ దెబ్బకు రైతు కళ్ళల్లో కన్నీళ్లు

తాడేపల్లిగూడెం అక్టోబర్ 29 (మీ వార్త ప్రతినిధి)
తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో అర్నాబ్ తుఫాన్ కలిగించిన పంట నష్టానికి రైతు కళ్ళల్లో కన్నీళ్లే మిగిలింది.మండలంలో మొత్తం వరి సాగులో ఉన్న పంటచేలు మొత్తం నేల నంటి రైతన్నకు తీవ్ర నష్టం కలిగించాయి. మండలంలో మొత్తం 29 ఎకరాల్లో వరి పంట సాగు చేయగా మూడు వేల ఎకరాల్లో వరి కోతలు పూర్తయ్యాయి. ఆ వరి పంటలో కొంతమేర రాశుల్లో ధాన్యం తడిసిపోగా కోత దశకు వచ్చిన వరి పంట మొత్తం చాపలా నేల నంటడంతో తీవ్ర నష్టం ఏర్పడింది. తాడేపల్లిగూడెం మండలంలోని నవాబుపాలెం మారంపల్లి నందమూరు, ఆరుల్ల, జగన్నాధపురం, దండగర్ర, ఆరుగొలను తదితర గ్రామాల్లో వరి పంట మొత్తం నీటిలోనే మునిగిపోయింది. ఇది ఇలా ఉంటే మండలంలో ఈదురు గాలులకు భారీ వృక్షాలు నేలకొరిగాయి. విద్యుత్ స్తంభాలు విరిగి ముక్కలయ్యాయి. దీంతో విద్యుత్కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. 32 గంటల పాటు విద్యుత్ లేక ప్రజల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.



కొన్ని గ్రామాల్లో మంచినీటికి జనరేటర్ ఏర్పాటు చేసి తాగునీరు అందించగా కొన్ని గ్రామాల్లో ఏర్పాటు చేయకపోవడంతో ప్రజలు మంచినీటికి కూడా ఇబ్బంది పడ్డ పరిస్థితి ఏర్పడింది.

ఆర్నబ్ తుఫాను ధాటికి కూలిన ఇల్లు..ముగ్గురు పిల్లలతో నిరాశ్రయులైన సాగర జామున్న.

భర్తను కోల్పోయిన బాధితురాలికి తక్షణమే ఇల్లు మంజూరు చేయాలని వేడుకోలు.





అనంతగిరి,అక్టోబర్ 29 (మీ వార్త)
అల్లూరి జిల్లా అనంతగిరి మండలం ఎగువ శోభ పంచాయతీ పరిధిలోని కె.జాముగుడ గ్రామంలో సాగర జామున్నకు చెందిన ఇల్లు ఆర్నబ్ తుఫాను ప్రభావంతో కూలిపోవడంతో ఆమె కుటుంబం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోంది.ఇప్పటికే భర్త సాగర ప్రసాద్ను కోల్పోయి ఏడాది గడుస్తుండగా, ముగ్గురు పిల్లలతో జీవనం సాగిస్తున్న ఆమెకు ఇల్లు కూలిపోవడం మరింత కష్టాలను తెచ్చిపెట్టింది. కుటుంబానికి ఆధారమైన భర్త మరణించడంతో ముగ్గురు పిల్లలను పోషిస్తూ జీవనం సాగిస్తున్న సాగర జామున్నకు ప్రస్తుతం నివసించేందుకు సురక్షితమైన ఇల్లు లేకపోవడం ఆవేదన కలిగిస్తోంది.తుఫాను కారణంగా ఇల్లు దెబ్బతిని కూలిపోవడంతో ఆమె కుటుంబం దిక్కుతోచని పరిస్థితిని ఎదుర్కొంటోంది.ఈ నేపథ్యంలో సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు తక్షణమే స్పందించి బాధిత కుటుంబానికి తగిన సహాయం అందించాలని గ్రామస్థులు కోరుతున్నారు.ముఖ్యంగా ముగ్గురు పిల్లలతో ఇబ్బందులు పడుతున్న సాగర జామున్నకు కూటమి ప్రభుత్వం వెంటనే నూతన గృహాన్ని మంజూరు చేసి ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.మానవతా దృక్పథంతో ప్రభుత్వం స్పందించి,నిరాశ్రయులైన ఈ కుటుంబానికి తక్షణమే గృహ సదుపాయం కల్పించాలని బాధితురాలు వేడుకుంటోంది.

జి.మాడుగులలో టీడీపీ జెడ్పీటీసీ అభ్యర్థి అఖిలప్రియ ప్రచారం





జి మాడుగుల (మీ వార్త ప్రతినిధి) జి.మాడుగుల మండలంలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల ప్రచారం ముమ్మరంగా సాగుతోంది. జి.మాడుగుల జెడ్పీటీసీ స్థానానికి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సోమెలి అఖిలప్రియ గురువారం మండలంలోని పలు గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. బోయితిలి, భీరం, నుర్మతి, జి.మాడుగుల, బందవీధి, ఎం. నీట్టపుట్టు గ్రామాల్లో పర్యటించి ఓటర్లను కలిశారు. ఈ సందర్భంగా గ్రామస్థులతో మాట్లాడి ఎన్నికల్లో తనకు మద్దతు ఇవ్వాలని కోరారు. గ్రామాల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తానని వివరిస్తూ ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేశారు. ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహిస్తూ ఓటర్ల మద్దతు కూడగడుతున్నారు. మండలంలో జెడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలకు పోటీ నెలకొనడంతో ప్రధాన పార్టీల అభ్యర్థులు ప్రచారాన్ని వేగవంతం చేశారు. గ్రామాల్లో పర్యటిస్తూ ఓటర్లను కలవడం, తమకు మద్దతు ఇవ్వాలని కోరడం ద్వారా ఎన్నికల ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. తెదేపా సీనియర్ నాయకుడు సోమెలి చిట్టిబాబు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏలేశ్వరంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభ.

ప్రత్తిపాడు నియోజకవర్గం.



ఏలేశ్వరం,అక్టోబర్ 29(మీ వార్త ప్రతినిధి):పట్టణంలోని స్థానిక బాలాజీ చౌక్ సెంటర్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ భారీ బహిరంగ సభను పట్టణ యువ నాయకులు బదిరెడ్డి గోవిందు అధ్యక్షతన గురువారం ర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ప్రత్తిపాడు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముద్రగడ గిరిబాబు,మాజీ ఎమ్మెల్సీ అంగూరి లక్ష్మీ కుమారి హాజరయ్యారు.ఈ సందర్భంగా ముద్రగడ గిరిబాబు మాట్లాడుతూ చైర్మన్ అభ్యర్థిగా ఆశాలతను,28 మంది వార్డు కౌన్సిలర్ అభ్యర్థులను తమ అమూల్యమైన రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరి ప్రార్థిస్తున్నాను అన్నారు.అలాగే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చైర్మన్ అభ్యర్థి పెట్టిన మేనిఫెస్టో రాష్ట్రంలో ఏ మున్సిపాలిటీలో హామీలు ఇవ్వలేదన్నారు.కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసాలను ఎండగట్టాలని,కూటమి అబద్ధపు హామీలతో అధికారాన్ని చేపట్టడం జరిగిందని,పట్టణ అభివృద్ధి అంటే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో జరిగిందన్నారు.సామాన్య మానవుడికి అందుబాటులో లేని రీతిలో నిత్యవసరాలు పెరిగాయని కూటమి ప్రభుత్వంలో ప్రశ్నించే ఒక్క నాయకుడు లేడని ఆయన దుయ్యబట్టారు.ఈ కార్యక్రమంలో శిడగం వెంకటేశ్వరరావు, సామంతులు సూర్యకుమార్,సుంకర రాంబాబు,జువ్వుని వీర్రాజు,వీర రాఘవమ్మ,వాగు బలరాం,చిన్న,బుర్ల సత్తిబాబు,దత్తి రాజా,దలే కిషోర్,సిరిపురపు రాజేష్,గెద్ద శ్రీను, బంటుపల్లి శ్రావణ్,తదితర వైఎస్ఆర్సిపి నాయకులు,కార్యకర్తలు అభిమానులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

తుఫాన్ ప్రభావిత ప్రాంతాలలో పర్యటించిన ఎమ్మెల్యే బొలిశెట్టి



తాడేపల్లిగూడెం అక్టోబర్ 29 (మీ వార్త ప్రతినిధి) అర్నాబ్ తుఫాన్ ప్రభావిత ప్రాంతాలలో ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ పర్యటించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. గురువారం తాడేపల్లిగూడెం మండలం కృష్ణయ్యపాలెం, నవాబుపాలెం, జగన్నాధపురం, మారంపల్లి, ఆరుళ్ల, పెంటపాడు మండలం ప్రత్తిపాడు, అల్లంపురం, రాచర్ల, కస్సా పెంటపాడు, మౌంజిపాడు, పడమర విప్పర్రు గ్రామాలలో ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన చేశారు. తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న వ్యవసాయ భూములు, నేలకొరిగిన పంటలను ఆయన పరిశీలించారు. అనంతరం రైతులతో ఆయన మాట్లాడి వారికి జరిగిన నష్టాన్ని, వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిస్థితులను అంచనా వేసి అవసరమైన చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే సూచించారు. నష్టపోయిన రైతులను ఆదుకొనేందుకు అధికారులతో నష్ట నివారణ అంచనా వేయించి సహాయక చర్యలు చేపడతమన్నారు. ఈ కార్యక్రమంలో పెంటపాడు జడ్పిటిసి కూటమి అభ్యర్థి తనబుద్ధి రవికిరణ్, కూటమి నాయకులు అడపా ప్రసాద్, పైబోయిన రఘు, పాలూరి వెంకటేశ్వరరావు, పసల కొండా, చెరుకూరి జగత్ సోమశేఖర్, వీర్ల కృష్ణ, పసల చంటి, బొడ్డు సాయిబాబా, పెంటపాడు వ్యవసాయ అధికారి చీర్ల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థి శీలం తమ్మయ్య జడ్పీటీసీ అభ్యర్థి తీగల కవిత కు మద్దతుగా ఇంటింటి ప్రచారం





అక్టోబర్ 29 చింతూరు మీ వార్త ప్రతినిధి : చింతూరు మండలం పెద్ద సీతనపల్లి ఎంపీటీసీ అభ్యర్థిగా బరిలో నిలిచిన కూటమి అభ్యర్థి శీలం తమ్మయ్య విజయమే లక్ష్యంగా జనసేన, తెలుగుదేశం,బీజేపీ నాయకులు సమష్టిగా ప్రచారం నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా కూటమి నాయకులు సమావేశమై అభ్యర్థి గెలుపునకు అనుసరించాల్సిన కార్యాచరణపై చర్చించారు. అనంతరం గ్రామంలో ఇంటింటికీ వెళ్లి సైకిల్ గుర్తుపై ఓటు వేసి శీలం తమ్మయ్య ను జడ్పీటీసీ అభ్యర్థి తీగల.కవిత ను గాజు గ్లాస్ గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కూటమి ఐక్యతతో ఎన్నికల ప్రచారంలో ఉత్సాహంగా పాల్గొంటూ విజయమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కొత్తపల్లి దుర్గాప్రసాద్,పాయం నాగరాజు,పాయం వినోద్, టీడీపీ నాయకులు బూత్ కన్వీనర్ కట్ట శంకర్,జల్లి మల్లయ్య,సత్తిబాబు తదితరులు పాల్గొని కూటమి అభ్యర్థి విజయానికి కృషి చేస్తున్నారు.

మానవత్వం చాటుకున్న హ్యూమన్ రైట్స్ సభ్యులు



జి మాడుగుల (మీ వార్త ప్రతినిధి) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మృతి చెందిన శివయ్య (జీప్ ఓనర్) కుటుంబానికి 50 కేజీల బియ్యం కొంత నగదు సాయం అందించి మానవత్వం చాటుకున్న హ్యూమన్ రైట్స్ సభ్యులు. ు= హ్యూమన్ రైట్స్ ఁ యాంటి కరప్షన్ అసోసియేషన్ ఫౌండర్ ఁ నేషనల్ చైర్మన్ తర్మంగి మత్స్యరాజు, మరియు నేషనల్ బోర్డర్ డైరెక్టర్స్ రావులపల్లి తిరుపతయ్య ,మరియు వంతల సన్నీ బాబు , మరియు అల్లూరి జిల్లా చైర్మన్ లకే రామకృష్ణ ఆదేశాల మేరకు జీ మాడుగుల మండలం, బీరం పంచాయతీ, గుదలంవీధి గ్రామానికి చెందిన జగ్గందొర ఆదిమూర్తి జీపు ఓనర్ (శివయ్య) అనే వ్యక్తి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ నిన్న అనగా 28 తేదీన బుధవారం మృతి చెందిన విషయం తెలిసుకోని, ఆ కుటుంబానికి పెద్దదిక్కు భర్తను కోల్పోవడంతో కన్నీరు మున్నిరవుతూ రోదిస్తున్న భార్యకు కూడా ఆరోగ్యం బాగులేకపోవడంతో ఈ విషయంపై తక్షణమే స్పందించిన హ్యూమన్ రైట్స్ సభ్యులు 50 కేజీల బియ్యం మరియు కొంత నగదును అందజేసి మానవత్వం చాటుకున్నారు.ఎవరికి ఏ సమస్య వచ్చినా తక్షణమే స్పందించి మేమున్నామని భరోసా కల్పిస్తూ సమాజంలో మానవత్వం చాటుకుంటున్న హ్యూమన్ రైట్స్ సభ్యులను గ్రామస్తులు అభినందించారు ఈ కార్యక్రమంలో టీ ఆర్ హ్యూమన్ రైట్స్ జీ మాడుగుల మండల చైర్మన్ కొర్ర చిన్నబ్బాయి , మండల వైస్ చైర్మన్ గొల్లోరి లక్ష్మణ్ , మండల సెక్రెటరీ సాగేని పెద్దబి , బుజ్జి బాబు , అఖిల్ పాల్గొన్నారు.

గూడూరు కోక నారాయణ పాలెం లో కూటమి ప్రభుత్వం ఎన్నికల ప్రచారం



గూడూరు అక్టోబర్ 29(మీ వార్త ప్రతినిధి) కోక నారాయణ పాలెం గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న జడ్పిటిసి అభ్యర్థి ని చోడగం నాంచారమ్మ, ఎంపీపీ అభ్యర్థి బొల్లా రాజేష్, ప్రచార కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు దాసరి ఉమా సాయిరాం, మాజీ సర్పంచ్ పుప్పాల సురేష్, మండల టిడిపి కార్యదర్శి తోట వేణు, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి ఎన్ ఏ బేగ్, గ్రామ టిడిపి అధ్యక్షులు చోడగం బిక్షాలరావు, మంగంటి నాగరాజు, బొర్రా నాగరాజు, గంజాల కృష్ణ మోహన్, శాయన సురేష్, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు

నెల్లిపాక అభివృద్ధికి అవకాశం ఇవ్వండి.. కొర్సా ధర్మయ్య విజ్ఞప్తి!

సీపీఎం, సీపీఐ, కాంగ్రెస్ పార్టీల మద్దతు ఫ్యాన్ గుర్తుతో కొర్సా ధర్మయ్య పోటీ!



ఎటపాక అక్టోబర్ 29 (మీ వార్త ప్రతినిధి): నెల్లిపాక గ్రామ పంచాయతీ పరిధిలో ఎంపీటీసీ ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ అభ్యర్థి కొర్సా ధర్మయ్యకు సీపీఎం, సీపీఐ, కాంగ్రెస్ పార్టీలు మద్దతు ప్రకటించడంతో ఆయన గెలుపు కోసం ఆయా పార్టీల శ్రేణులు కృషి చేస్తున్నాయి. ప్రజల ఆదరాభిమానాలతో ఎంపీటీసీగా విజయం సాధించి, ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించాలని కొర్సా ధర్మయ్య ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. గ్రామాభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న తనకు ప్రజలు అండగా నిలవాలని ఆయన కోరుతున్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్సీపీ గుర్తు అయిన ఫ్యాన్ గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రజల మద్దతుతో విజయం సాధిస్తే గ్రామ ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి అవసరాలకు ప్రాధాన్యత ఇస్తానని అభ్యర్థి కోరుతున్నారు. నెల్లిపాక గ్రామ పంచాయతీ పరిధిలోని ఓటర్లు తనకు ఒక్క అవకాశం కల్పించి ఎంపీటీసీగా గెలిపించాలని కొర్సా ధర్మయ్య విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో చిలుకూరు నాగయ్య, నాయుడు సత్తిబాబు గద్దల రమణయ్య, జగడి బాబు, ముదిగొండ వినయ్ కుమార్, పింగిలి కిషోర్, కొరస సత్యనారాయణ కొరస బాలరాజు కొరసా నాగేశ్వరరావుపింగిలి ఎంకన్న, జిలకర సాంబయ్య, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఏలూరు జిల్లాలో సామజిక పెన్షన్ల పంపిణీ



ఏలూరు, అక్టోబర్, 29 : ఏలూరు జిల్లాలో సామజిక పెన్షన్ల పంపిణీ ఈనెల 30వ తేదీ ఉదయం 7 గంటల నుండి ప్రారంభం అవుతుందని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి చెప్పారు. ఏలూరు జిల్లా లో నవంబర్ నెలలో 2,52,397మంది ఫించన్ దారులకు 111.04కోట్ల రూపాయిలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అనివార్య కారణం ల చేత 30 వ తేదీన తీసుకోని వారికి నవంబర్, 5 వ తేదీ వరకు పంపిణీ చేయబడునని, . జిల్లా లో 4916 మంది సచివాలయ మరియు ఇతర ప్రభుత్వ సిబ్బంది తో ఫించనల పంపిణీకి నియమించామన్నారు. జిల్లలో నవంబర్ నెల పించను పంపిణి పై జిల్లాలోని అందరు మండల పరిషత్ అభివృద్ధి అధికారులు మరియు మునిసిపల్ కమిషనర్లతో టెలి కాన్ఫరెన్స్ ద్వారా ఆదేశములు జారి చేయడం జరిగిందని, 30 వ తేదిన పించను పంపిణికి ఎటువంటి నగదు ఇబ్బంది లేకుండా చూడాలని జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ కు ఆదేశాములు జారి చేయడము జరిగిందన్నారు. పింఛను పొందేందుకు పింఛను దారులు సచివాలయ సిబ్బంది ద్వారా వారి సంబంధిత ఇళ్లలో అందుబాటులో ఉండేలా ముందస్తు సమాచారం అందించాలని జెడ్పి సీఈఓ ఎం. కృష్ణమోహన్, డి.ఆర్.డి.ఎ ప్రాజెక్టు డైరెక్టర్ టి.విజయ లక్ష్మి , జిల్లా స్వర్ణ గ్రామ, సచివాలయ నోడల్ అధికారి వెంకటనాయుడు,్గా,జజూ మరియు పంచాయితీ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

గిరిజన గ్రామాల్లో తుపాను విధ్వంసం

తుపాను ధాటికి ధ్వంసం అయిన ఇళ్లు






జి మాడుగుల (మీ వార్త ప్రతినిధి) జిమాడుగుల మండలం గడుతురు, పెద్దలోచలి, సొలబం, పలు పంచాయతీలలో ఆర్నబ్ తుఫాను తీవ్ర విషాదాన్ని నింపింది. ఆర్నబ్ తుఫాను ప్రభావంతో ఏజెన్సీ మండలాల్లో బలమైన ఈదురు గాలులు ,ఎడతెరిపి లేని భారీ వర్షాలతో ,పలువురు ఇళ్లు తుఫాను దాటికి ధ్వంసం అయ్యాయి. నిలువ నీడ లేక గిరిజనులు నిరాశ్రులయ్యారు. మంగళవారం, బుధవారం, కురిసిన భారీ వర్షాలకు గడుతురు పంచాయతీ బొబ్బంగిపాడు గ్రామం కొర్ర షాలో, పాంగి మహేష్, గడుతురూలో తాంబేలు సింగారమ్మ, బోనంగి సారుణ్ కుమార్, తోడల సోములమ్మ ఇళ్లు పూర్తిగా ధ్వంసం కాగా. పెద లోచలి పంచాయతీ గొడుగులు బంధ గ్రామానికి చెందిన వంతల సత్తిబాబు ఇంటి పైరేకులు ఈదురు గాలులకు ఎగిరిపోయాయి. ఈ ఘటనపై అధికారులు దృష్టి సారించి వీరికి తగిన సహాయక చర్యలు చేపడతారని గ్రామస్తులు కోరుతున్నారు..

అనంతగిరి ఘాట్ రోడ్లో విరిగిపడిన భారీ వృక్షం.

ట్రాఫిక్‌ను పునరుద్ధరించిన ఎస్ఐ కె శంకర్రావు.







అనంతగిరి,అక్టోబర్ 29 (మీ వార్త) అనంతగిరి ప్రధాన రహదారిపై బుధవారం తెల్లవారుజామున ఒక్కసారిగా విరిగిపడిన భారీ వృక్షం దీంతో రహదారికి ఇరువైపులా వాహనాలు నిలిచిపోయి తీవ్ర ట్రాఫిక్ అంతరాయం ఏర్పడంతో సమాచారం అందుకున్న అనంతగిరి సబ్ ఇన్స్పెక్టర్ కె.శంకర్రావు తన సిబ్బందితో కలిసి హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకొని సమయస్ఫూర్తితో స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి జేసీబీ చెట్ల కటింగ్ యంత్రాలను తెప్పించి స్వయంగా రంగంలోకి దిగిన ఆయన,సిబ్బంది మరియు స్థానికులతో కలిసి భారీ వృక్షం కొమ్మలను తొలగించారు.ఎస్ఐ స్వయంగా సహాయక చర్యల్లో పాలుపంచుకోవడంతో ట్రాఫిక్ సమస్య త్వరితగతిన పరిష్కారమై కొద్దిసేపట్లోనే రహదారిపై వాహనాల రాకపోకలను పునరుద్ధరించారు.సకాలంలో స్పందించి,ప్రజలకు ఇబ్బంది కలగకుండా ట్రాఫిక్‌ను క్లియర్ చేసిన ఎస్ఐ కె.శంకర్రావు వారి సిబ్బందిని స్థానిక ప్రజలు, ప్రయాణికులు వాహనదారులు ప్రశంసించారు.

కామయ్యపాలెం పంచాయతీని అభివృద్ధి చేస్తా.

ఎంపీటీసీ అభ్యర్థి బోడిక భోగేశ్వరరావు.



జీలుగుమిల్లి .(మీ వార్త ప్రతినిధి) మండలంలోని కామయ్యపాలెం వైఎస్ఆర్సిపి ఎంపిటిసి అభ్యర్థి బోడిక భోగేశ్వరరావు ప్రచారంలో దూసుకుపోతున్నారు, గురువారం ప్రచారంలో భాగంగా ఇంటింటికి వెళ్లి గత వైసిపి ప్రభుత్వం లో చేసిన అభివృద్ధి పనులు వివరిస్తూ ఫ్యాన్ గుర్తుకి ఓటేసి అఖండ విజయంతో గెలిపించాలని కోరుతున్నారు, సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 5 సంవత్సరాలు సర్పంచిగా అవకాశం కల్పించారని పంచాయతీలో సిసి రోడ్లు, డ్రైనేజీలు, గత ప్రభుత్వంలో ప్రభుత్వం నుండి వచ్చిన అనేక సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అదే విధంగా చూసామన్నారు, మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు, పార్టీ మండల అధ్యక్షులు చందా ప్రసాద్, మండల ముఖ్య నాయకుల సహకారంతో, ఎంపీటీసీగా పోటీ చేసే అవకాశం వచ్చిందని ఆయన తెలిపారు, ఎంపీటీసీగా మరోసారి మీ అమూల్యమైన ఓటును ఫ్యాన్ గుర్తుపై వేసి గెలిపిస్తారని ఆశిస్తున్నాను అన్నారు, కార్యక్రమంలో వైకాపా మండల అధ్యక్షుడు సందా ప్రసాద్, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఉప్పల రాంపండు, మాజీ సర్పంచ్ బోడిక వీరలక్ష్మి. ,సోషల్ మీడియా కన్వీనర్ శ్రీపతి.సాయి, వైకాపా పార్టీ సీనియర్ నాయకులు సిరి బత్తుల భాస్కర్, తిరుమల మహేష్, కరక లక్ష్మణ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

కూటమిలో కొరవడిన సమన్వయం'ద మిత్రపక్షాల్లో పెల్లుబుకుతున్న అసంతృప్తి..!

కూటమిలో గ్రూపు రాజకీయం..క్షేత్రస్థాయిలో తప్పిన సమన్వయం

స్వరంలో తేడా..నడకలో వ్యత్యాసం: కూటమి నేతల మధ్య పెరిగిన దూరం

కూటమి' కుదుపులు..మిత్రపక్షాల ఆవేదనను పట్టించుకునేదెవరు

అనంతగిరి బజాపా ప్రధాన కార్యదర్శి సిర్గం రామకృష్ణ.

అనంతగిరి,అక్టోబర్ 29 (మీ వార్త) అల్లూరి జిల్లా అనంతగిరి మండలంలో జరగానున్న స్థానిక సంస్థ ఎంపీటీసీ జెడ్పీటీసీ ఎన్నికల్లో అధికార కూటమి మిత్రపక్షాల మధ్య సమన్వయ లోపం స్పష్టంగా కనిపిస్తోందని అనంతగిరి భాజపా మండల ప్రధాన కార్యదర్శి సిర్గం రామకృష్ణ తెలిపారు.ఎన్నికల సమయంలో కనిపించిన ఐక్యత,ఆ తర్వాత క్షేత్రస్థాయిలో అమలు కాకపోవడంతో భాగస్వామ్య పక్షాల నాయకులు తీవ్ర అసంతృప్తిగా ఉన్నారని వ్యక్తం చేస్తున్నారు. కూటమి శ్రేణుల మధ్య సరైన సమాచారం, సహకారం లేకపోవడమే ఈ పరిస్థితికి కారణమని ఆరోపించారు .

ఏకపక్ష నిర్ణయాలు.. పక్కనవెట్టిన మిత్రపక్షాలు

క్షేత్రస్థాయిలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు,ప్రభుత్వ ప్రాధాన్యతలు పార్టీ కార్యక్రమాలలో తమకు సరైన ప్రాతినిధ్యం లభించడం లేదని మిత్రపక్షాల (జనసేన,భాజపా) నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని ప్రధాన నిర్ణయాలన్నీ ఏకపక్షంగానే జరుగుతున్నాయని, కనీసం సమాచారం కూడా ఇవ్వకుండా కొన్ని వర్గాలే ముందుకు వెళు న్నాయని బహిరంగా విమర్శలు వెలువెత్తుతున్నయన్నారు.

సమన్వయ కమిటీల జాడేది

కూటమిని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు నియమించాల్సిన సమన్వయ కమిటీలు నామమాత్రంగానే ఉండిపోయాయని,అసలు సమావేశాలే జరగడం లేదని కార్యకర్తలు ఆరోపించారు మండల స్థాయిలో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించేందుకు ఎలాంటి స్పష్టమైన దిశానిర్దేశం లేకపోవడంతో ద్వితీయ శ్రేణి నాయకులు,కార్యకర్తలు తీవ్ర నిరాశలో మునిగిపోయన్నారు.

దిద్దుబాటు చర్యలు లేకపోతే ఇబ్బందులే

ఇప్పటికైనా కూటమి పెద్దలు స్పందించి, మండలంలలో అన్ని భాగస్వామ్య పక్షాలను ఒకే తాటిపైకి తెచ్చేందుకు తక్షణమే దిద్దుబాటు చర్యలు చేపట్టాలని ఆయన



కోరారు.సమన్వయ లోపాన్ని సకాలంలో సరిదిద్దకపోతే,రాబోయే రోజుల్లో కూటమి మిత్రపక్షం మరింత పడిపోయే ప్రమాదం ఉందని స్పష్టం చేశారు.

అర్చకుల నివాస సమస్యల పరిష్కారానికి విశ్వ హిందూ పరిషత్ కృషి

మచిలీపట్నంలోని దేవాలయాల్లో అర్చకుల నివాస గృహాల దుస్థితిపై అధికారులకు వినతిపత్రం

మచిలీపట్నం, అక్టోబర్ 28(మీ వార్త ప్రతినిధి) మచిలీపట్నం పరిధిలోని పలు దేవాలయాల్లో అర్చకులు ఎదుర్కొంటున్న నివాస సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి తగిన చర్యలు చేపట్టాలని కోరుతూ విశ్వ హిందూ పరిషత్ (విహెచ్‌పీ) కృష్ణా జిల్లా ఆధ్వర్యంలో అధికారులకు వినతిపత్రం సమర్పించనున్నట్లు జిల్లా అధ్యక్షులు డా. బూరగడ్డ శ్రీనాథ్ తెలిపారు.మచిలీపట్నం పరిధిలోని పలు దేవాలయాల్లో అర్చకులు దేవాలయ ప్రాంగణాల్లో ఏర్పాటు చేసిన నివాస గృహాల్లోనే నివసిస్తున్నారని, అయితే వాటిలో అనేక గృహాలు కాలక్రమేణా శిథిలావస్థకు చేరుకోవడంతో పాటు, కనీస నివాస సౌకర్యాలు కూడా అందుబాటులో లేని పరిస్థితి ఉందని పలువురు అర్చకులు విహెచ్‌పీ ప్రతినిధుల దృష్టికి తీసుకువచ్చినట్లు ఆయన తెలిపారు.దేవాలయాల్లో నిత్య పూజలు, కైంకర్యాలు, ఉత్సవాలు, ఇతర ధార్మిక కార్యక్రమాలను నిర్వహిస్తూ భక్తులకు నిరంతరం సేవలందించే అర్చకులకు సురక్షితమైన, గౌరవప్రదమైన నివాస వసతి కల్పించడం అవసరమని డా. శ్రీనాథ్ పేర్కొన్నారు. శిథిలావస్థలో ఉన్న నివాస గృహాల కారణంగా అర్చకులతో పాటు వారి కుటుంబ సభ్యులు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.ఈ నేపథ్యంలో దేవాలయాల వారీగా అర్చకుల నివాస గృహాల పరిస్థితిపై సమగ్ర పరిశీలన నిర్వహించాలని విహెచ్‌పీ కోరనుంది. అవసరమైన చోట మరమ్మతులు



చేపట్టడం, పూర్తిగా శిథిలమైన భవనాలను పునర్నిర్మించడం లేదా ప్రత్యామ్నాయ నివాస సౌకర్యం కల్పించడం, తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు, పారిశుద్ధ్యం వంటి కనీస సౌకర్యాలను అందుబాటులోకి తీసుకురావడం వంటి అంశాలను అధికారుల దృష్టికి తీసుకెళ్లనున్నట్లు ఆయన తెలిపారు.అర్చకుల నివాస సమస్యలు కేవలం వ్యక్తిగత సమస్యలుగా చూడకూడదని, అవి దేవాలయాల్లో కొనసాగుతున్న నిత్య ధార్మిక కార్యకలాపాలతో కూడా నేరుగా సంబంధం ఉన్న అంశాలని డా. శ్రీనాథ్ అన్నారు. దేవాలయాల పరిరక్షణతో పాటు వాటిలో సేవలందిస్తున్న అర్చకుల సంక్షేమానికి కూడా తగిన ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన కోరారు.ఈ విషయమై 2026 సెప్టెంబర్ 28, సోమవారం ఉదయం 11:30 గంటలకు మచిలీపట్నం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించనున్నట్లు డా. శ్రీనాథ్ తెలిపారు. అనంతరం దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్‌ను కూడా కలిసి అర్చకుల సమస్యలను వివరించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో విహెచ్‌పీకి చెందిన అన్ని స్థాయిల బాధ్యతలు నిర్వహిస్తున్న కార్యకర్తలు, ప్రముఖులు పాల్గొని అర్చకులకు సంఘీభావం తెలియజేయాలని డా. శ్రీనాథ్ పిలుపునిచ్చారు.అర్చకుల సంక్షేమం -- దేవాలయాల పరిరక్షణ -- ధార్మిక వ్యవస్థ బలోపేతం అనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఆయన తెలిపారు.డా. బూరగడ్డ శ్రీనాథ్ జిల్లా అధ్యక్షులు విశ్వ హిందూ పరిషత్ -- కృష్ణా జిల్లా

డ్రగ్స్ నిర్మూలన ప్రభుత్వాల తక్షణ కర్తవ్యం.

హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి డా. గోవాడ ప్రశాంతి

అమరావతి అక్టోబర్ 29(మీ వార్త ప్రతినిధి ప్రపంచంలోనే అత్యధిక యువజన బా కలిగిన దేశంగా భారత్ అవతరించడం మనకు ఒక గొప్ప అవకాశం కాదు అంతకుమించిన బాధ్యత కూడా అని, హ్యూమన్ రైట్స్ పౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ ఏఎస్ శ్రీనివాస్ అన్నారు. శనివారం నాడు పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేస్తూ యువత శక్తి సామర్థ్యాలను సద్వినియోగం చేసుకోగలిగితే ఆర్థిక అభివృద్ధిలో దేశం అగ్రగామిగా నిలుస్తుందని కానీ నిరుద్యోగం నైపుణ్యాల కొరత ఉ పాధి అవకాశాలు ఏమి మాదకద్రవ్యాల దర్శనం వంటి సమస్యలు యువశక్తిని నిర్వీర్యం చేస్తున్నాయని అన్నారు. ఒకవైపు చదువుకున్న కొలువులు లభించగా యువత నిరాశకు గురి అవుతుంటే మరోవైపు కొందరు మత్తు పదార్థాలకు బానిసలై భవిష్యత్తును చేజేతులా నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యువతకు ఉపాధి భరోసా కల్పించడం డ్రగ్స్ మహమ్మారిని నిర్మూలించడం ప్రభుత్వాల తక్షణ కర్తవ్యం కావాలని పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే (పి ఎల్ ఎఫ్ ఎస్) ఒంటి నివేదికలు యువతలో శిక్షణ విద్య ఉపాధికి సంబంధించిన సమస్యలను వెలుగులోకి తెస్తున్నాయని దేశవ్యాప్తంగా 15 నుంచి 29 సంవత్సరాల మధ్య వయసులో యువతలో గణనీయమైన శాతం మంది చదువులోనూ ఉద్యోగాలలోను వృత్తి నైపుణ్యాలలోనూ శిక్షణ లేకపోవడం ఆందోళనకరమని ఆర్థిక ఇబ్బందులు నాణ్యమైన విద్య అందుబాటులో లేకపోవడం పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలు పెంపొందించుకోకపోవడం వంటి కారణాలు యువత అవకాశాలను దెబ్బతీస్తున్నాయి అన్నారు. చదువులు పూర్తి అయిన తగిన ఉద్యోగం దొరకపోవడంతో చాలామంది నిరాశ నిస్పృహలకు లోన్ అవుతున్నారని పరిశ్రమలకు విద్యాసంస్థలకు మధ్య సమన్వయం కొరబడడం డిగ్రీలు ఉన్న ఉపాధి పొందలేని పరిస్థితి నెలకొంటుందని ఉ ద్యోగాల కోసం యువత రోడ్లెక్కి ఆందోళన చేయవలసిన పరిస్థితి వస్తుందని, ప్రభుత్వాలు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో జాప్యం చేస్తే నిరుద్యోగులలో అసంతృప్తి పెరుగుతుందని వారి సమస్యలను గుర్తించి పరిష్కరించాల్సింది పోయి ప్రశ్నించే యువతను ప్రత్యర్థులుగా చూడడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని నిరసనల వెనుక ఉన్న నిరుద్యోగం ఆర్థిక ఇబ్బందులు భవిష్యత్తుపై అభద్రత అంటే కారణాలను పాలకులు అర్థం చేసుకోవాలని మహిళల విషయంలోనూ ఇదే పరిస్థితి కనిపిస్తోందని ఉన్నతవిద్య అభ్యసిస్తున్నప్పటికీ కుటుంబ బాధ్యతలు సురక్షితమైన ప్రయాణ సౌకర్యాలు కార్యక్రమాలను ప్రోత్సహించాలని నిరుద్యోగం ఒకటే మాదకద్రవ్యాల వినియోగానికి కారణమని చెప్పలేమని స్నేహితుల ఒత్తిడి కొత్తదనం చూడాలని ఆసక్తి మానసిక ఒత్తిడి కుటుంబ సమస్యలు వ్యసనానకు సంబంధించిన ఇతర పరిస్థితులు కూడా యువతను ఆ దిశగా నడిపించే అవకాశం ఉందని అన్నారు అందుకే ఉపాధి కల్పనతో పాటు మానసిక ఆరోగ్యం పై అవగాహన కుటుంబ ఆదరణ సానుకూల సామాజిక వాతావరణం కూడా అవసరమని పేర్కొన్నారు. పిల్లల ప్రవర్తనలో వచ్చే మార్పులను గమనిస్తూ వారితో స్నేహపూర్వకంగా మాట్లాడాలని భయపెట్టి శిక్షించి సమస్యను దాచిపెట్టేలా చేయకుండా అవసరమైనప్పుడు నిపుణుల సహాయం తీసుకోవాలని కోరారు ఉపాధ్యాయులు విద్యార్థులకు పాఠ్యాంశం తో పాటు జీవన నైపుణ్యాలు ఒత్తిడిని ఎదుర్కొనే విధానాలు మంచి చెడుల విచక్షణతో గుర్తించే సామర్థ్యాన్ని నేర్పాలని యువజన సంఘాలు క్రీడా సంస్థలు సామాజిక కార్యకర్తలు మాదక ద్రవ్యాల వ్యతిరేక కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలని ప్రభుత్వాలు యువతకు ఇచ్చిన ఉపాధి హామీలను కార్యాచరణలో చూపాలని ఖాళీ



ఉద్యోగాలను భర్తీ చేయడం నైపుణ్య శిక్షణను విస్తరించడం చిన్న పరిశ్రమలు స్టార్స్ డబ్బులు స్వయం ఉపాధి అవకాశాలకు ప్రోత్సాహం అందించడం ద్వారా యువతలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించాలని నిరుద్యోగ సమస్యను పరిష్కరించడం ఒకవైపు మాదకద్రవ్యాల అక్రమ వ్యాపారాన్ని అనికివేయడం మరోవైపు సమాంతరంగా సాగాలని యువతకు భవిష్యత్తుపై ఆశ కల్పించినప్పుడే వారు దేశాభివృద్ధిలో భాగస్వాములు అవుతారని మాటక ద్రవ్యాల రహిత సమాజం ఉపాధి భరోసా కలిగిన యువత ఈ రెండు లక్షల నెరవేరినప్పుడు వికసిత భారత్ స్వప్నం సహకారం అవుతుంది అన్నారు.

జోరుగా టిడిపి మున్సిపల్ ఎన్నికల ప్రచార హోరు.





ఏలేశ్వరం,అక్టోబర్ 29(మీ వార్త ప్రతినిధి) తెలుగుదేశం పార్టీ మున్సిపల్ ఎన్నికల ప్రచార హోరు ప్రభుత్వ ఆస్పత్రి చైర్మన్,మండల ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు,16వ వార్డు తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి వాగు రాజేష్ ఆధ్వర్యంలో గురువారం జోరుగా సాగింది.ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఆదేశాలతో,పట్టణ నాయకులు బోదిరెడ్డి గోపి,మూది నారాయణస్వామి సూచనలతో పట్టణంలోని వ్యాపార దుకాణల వద్దకు ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగిందని,మున్సిపల్ ఎన్నికలలో కూటమి చైర్మన్ అభ్యర్థి యార్లగడ్డ అక్షితను,28 మంది వార్డు కౌన్సిలర్ అభ్యర్థులను తమ అమూల్యమైన ఓటు ముద్రను వేసి గెలిపించాలని కోరారు.అలాగే కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు నీరాజనాలు పలుకుతున్నారన్నారు.ఈకార్యక్రమంలో గొల్లపూడి త్రిమూర్తులు, అనంతపల్లి శ్రీను,కాపుగంటి మోహన్, గొల్లపూడి సత్యనారాయణ,వాగు బద్రిష్,మణికంఠ,పాబోలు వినోద్,రాతికింద సతీష్,పసుపులేటి శ్రీను,పాండ్రికి నానాజీ,ఆర్యవైశ్య సంఘ సభ్యులు,టిడిపి కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

గూడూరు మండలం లో తుఫాను వల్ల దెబ్బతిన్న వరి పొలాలను పరిశీలించడం



గూడూరు అక్టోబర్ 29(మీ వార్త ప్రతినిధి) జిల్లా వ్యవసాయ అధికారి జ్యోతి రామని ఈరోజు గూడూరు మండలంలోని తుఫాను వల్ల దెబ్బతిన్న వరి పొలాలను పరిశీలించడం అయినది

ఎంపీటీసీ -1 వైఎస్సార్సీపీ అభ్యర్థి రావు వినోద్ ప్రచారం



కుక్కునూరు, అక్టోబర్ 29 (మి వార్తా ప్రతినిధి) కుక్కునూరు మండల ఎంపీటీసీ -1 స్థానానికి వైఎస్సార్సీపీ అభ్యర్థి రావు వినోద్ ప్రచారాన్ని ముమ్మరం చేశారు. గ్రామాల్లో ఇంటింటికీ తిరుగుతూ ప్రజలను కలుసుకుంటున్నారు. గతంలో మాజీ సర్పంచ్‌గా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ, మరోసారి అవకాశం కల్పించాలని ఓటర్లను కోరుతున్నారు. గ్రామాల్లో ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, తనకు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

జడ్పీ చైర్మన్ పదవి రేసులో నవ్యమ్మ..

కూటమి నాయకుల మద్దతు కోరిన వైనం



కుక్కునూరు, అక్టోబర్ 29 (మి వార్తా ప్రతినిధి) కుక్కునూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ములిశెట్టి నాగేశ్వరరావు (నాగు) అధ్యక్షతన జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కుమార్తె చింతమనేని నవ్యమ్మ సందడి చేశారు.కుక్కునూరు మండల కూటమి తరపున పోటీ చేస్తున్న జడ్పీటీసీ అభ్యర్థి బొంతు కోమలదేవి , ఎంపీటీసీ అభ్యర్థులతో నవ్యమ్మ ప్రత్యేకంగా పరిచయం చేసుకున్నారు.జడ్పీ చైర్మన్ రేసులో నవ్యమ్మ ఏలూరు జిల్లా పెదవేగి మండల జడ్పీటీసీగా ఏకగ్రీవంగా ఎన్నికైన చింతమనేని నవ్యమ్మ, ప్రస్తుతం ఏలూరు జిల్లా పరిషత్ చైర్మన్ పదవి రేసులో ఉన్నారు. ఈ నేపథ్యంలో కుక్కునూరు మండలానికి విచ్చేసిన ఆమె, కూటమి నాయకులను, అభ్యర్థులను కలుసుకుని రానున్న జిల్లా పరిషత్ చైర్మన్ ఎన్నికల్లో తనకు సహకరించాలని, మద్దతు అందించాలని కోరినట్లు సమాచారం.
ఈ కార్యక్రమంలో ములిశెట్టి నాగేశ్వరరావు (నాగు) తో పాటు కుక్కునూరు మండల కూటమి నాయకులు, జడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థులు పాల్గొన్నారు.ం

టీడీపీ అభ్యర్థి పిచ్చుక రాజు ఇంటి ఇంటికి ప్రచారం



కుక్కునూరు, అక్టోబర్ 29 (మి వార్తా ప్రతినిధి) కుక్కునూరు మండల ఎంపీటీసీ -1స్థానానికి టీడీపీ అభ్యర్థి పిచ్చుక రాజు ఇంటి ఇంటికి తిరుగుతూ ఓటు వెయ్యాలని అభ్యర్థించారు . గ్రామాల్లో ఇంటింటికీ తిరుగుతూ ప్రజలను కలుసుకుంటున్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ, తనకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరుతున్నారు. ప్రజల సమస్యలను తెలుసుకుంటూ ఎన్నికల ప్రచారంలో ముందుకు సాగుతున్నారు.

తుఫాను ప్రభావిత ఉద్యాన పంటలను పరిశీలించిన ఉద్యాన అధికారులు దివ్యశ్రీ





సస్యరక్షణపై రైతులకు కీలక సూచనలు

ఏలేశ్వరం; అక్టోబర్ 29(మీ వార్త ప్రతి నిధి)
మండలంలో నీ ఎర్రవరం,తిరుమాలి, ఏలేశ్వరం , పేరవరం గ్రామాలలో ఆర్నబ్ తుఫాన్ వల్ల నష్టపోయిన అరటి , కూరగాయల పంటలను ఉద్యాన అధికారిని కే దివ్యశ్రీ పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా దివ్యశ్రీ మాట్లాడుతూ , ఏలేశ్వరం మండలం లో అరటి , కూరగాయలు ,బొప్పాయి, 238 ఎకరాలు పంట నష్టం ప్రాథమిక అంచనా వేయటం జరిగిందనీ,ప్రతి గ్రామంలోని రైతు సేవ కేంద్రం సిబ్బంది ఫీల్డ్ విజిట్లు చేసి, ఉద్యాన పంటల నష్టం అంచనా వేసి, పై అధికారులకు పంపించడం జరుగుతుందని తెలపడం జరిగింది. అంతేకాకుండా కూరగాయలు, అరటి, ,తోట పంటలలో ,రైతులు పాటించవలసిన యాజమాన్య పద్ధతులు కింద తెలిపిన విధంగా వివరించటం జరిగింది
కూరగాయ పంటలు ;
లినిల్వ నీటిని వెంటనే తొలగించాలి.పడిపోయిన మొక్కలను నిలబెట్టి మట్టి ఎత్తి, అవసరమైతే కర్రలతో ఆసరా ఇవ్వాలి.విరిగిన కొమ్మలు,కుళ్లిన ఆకులు/కాయలను తొలగించాలి.
వర్షం తర్వాత ఆకుమచ్చ, కుళ్లు వంటి సమస్యలు కనిపిస్తే కాపర్ ఆక్సి క్లోరైడ్ 0.3% (3 జి/ఎల్) లేదా మాన్కోజబ్ 0.25% (2.5 జి/ఎల్) లేబుల్ సిఫారసు ప్రకారం పిచికారీ చేయాలి.
లికాండం/వేరుకుళ్లు రాకుండా బ్లిటాక్స్ 3గ్రామాలు లీటరు నీటికి చొప్పున కలిపి మొక్క మొదల్లో పోయాలి .
లినేలలో నీరు తగ్గిన తర్వాత 19:19:19 ఏ 5 జి/ఎల్ లేదా పంటకు అనుకూలమైన నీటిలో కరిగే ఎన్ పి కె ఫోలియర్ స్ప్రే ఉపయోగించవచ్చు. మైక్రోన్యూట్రియెంట్ ఏ 2--3 జి/ఎల్ ప్రకారం వాడాలి.
2. అరటి ;
వంగిన మొక్కలకు మట్టి ఎత్తి ప్రాపింగ్ చేయాలి.విరిగిన ఆకులు/దెబ్బతిన్న భాగాలను తొలగించాలి.
లిఆకుమచ్చ/సిగటోకా వంటి సమస్యలకు మాన్కోజబ్ ఏ 2.5 జి/ఎల్ లేదా ప్రోపికనజోల్ 1 ఎం.ఎల్. ఫంగిసైడ్‌ను పిచికారీ చేయాలి.
లిదుంప కుళ్లు నివారణ కు కాపర్ ఆక్సి క్లోరైడ్ ఏ 3 జి/ఎల్ వంటి కాపర్ ఫంగిసైడ్ మొక్క మొదల్లో,మట్టి తడిచేలా పోయలి
లిఫోలియర్ స్ప్రే 19:19:19 ఏ 5 జి/ఎల్ లేదా తోట పరిస్థితికి అనుగుణంగా 13:0:45 ఏ 5 జి/ఎల్ చేయాలి.
లిఆయిల్‌పామ్,కొబ్బరి
చెట్టు చుట్టూ పాదులు చేసి ఎరువులు వేయాలి
లిమొవ్వు కుళ్ళు వచ్చిన యెడల కుళ్ళిన కణజాలం తో పాటు తీసేసి కార్బెండజెమ్ మందు 1 గ్రాము లీటరు నీటికి చొప్పున కలిపి గెలలు, మొవ్వు,మొక్క చుట్టూ మట్టి తడిచేలా పోయాలి. అని రైతులకు వివరించడం జరిగింది.

ఎన్నికల ఏర్పాట్లపై జెడ్పీ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్,సబ్ కలెక్టర్ తనిఖీ..

బ్యాలెట్ పేపర్ల ముద్రణ స్థితి, ఎన్నికల సామగ్రి, ఇతర ప్రోటోకాల్ అంశాలపై సమీక్ష..

రంపచోడవరం, అక్టోబర్ 29(తెలుగు రాష్ట్రం ప్రతినిధి): పోలవరం జిల్లా జాయింట్ కలెక్టర్ సూరపాటి ప్రశాంత్ కుమార్,రంపచోడవరం సబ్ కలెక్టర్ డి.పృథ్వి రాజ్ కుమార్ గురువారం జిల్లా పరిషత్ (జెడ్పీ) కార్యాలయాన్ని సందర్శించి, ఎంపీటీసీ,జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి చేపట్టిన ఏర్పాట్లను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఎన్నికల నిర్వహణ కోసం కార్యాలయంలో చేపట్టిన ఏర్పాట్లు,బ్యాలెట్ పేపర్ల ముద్రణ స్థితి, ఎన్నికల సామగ్రి సిద్ధత, సంబంధిత రికార్డులు, ఇతర ఎన్నికల ప్రోటోకాల్ అంశాలను అధికారులు పరిశీలించారు.ఎన్నికల ప్రక్రియకు అవసరమైన ఏర్పాట్ల పురోగతిపై సంబంధిత అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.జిల్లా



పరిషత్ సీఈవో కే. పురుషోత్తం రావు, డీడీ సోషల్ వెల్ఫేర్ రుక్మందయ్య ఆధ్వర్యంలో కాకినాడలో బ్యాలెట్ పత్రాల ముద్రణ జరుగుతున్నట్లు సంబంధిత అధికారులు వివరించారు. ముద్రణ పురోగతి, ఎన్నికలకు అవసరమైన బ్యాలెట్ పత్రాల సిద్ధతకు సంబంధించిన ప్రస్తుత స్థితిగతులను జాయింట్ కలెక్టర్, సబ్ కలెక్టర్‌కు తెలియజేశారు. ఎన్నికల విధుల నిర్వహణలో ఎలాంటి లోపాలకు తావులేకుండా,ఎన్నికల నిబంధనలు, మార్గదర్శకాలకు అనుగుణంగా అన్ని ఏర్పాట్లను నిర్దిష్ట సమయంలో పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. బ్యాలెట్ పేపర్ల ముద్రణ, ఎన్నికల సామగ్రి సిద్ధం చేయడం, సంబంధిత రికార్డుల నిర్వహణ తదితర అంశాల్లో నిర్దేశిత విధివిధానాలను కచ్చితంగా పాటించాలని ఆదేశించారు.ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా నిర్వహించేందుకు సంబంధిత అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని, ఎన్నికలకు సంబంధించిన ప్రతి అంశాన్ని నిరంతరం పర్యవేక్షించాలని జాయింట్ కలెక్టర్,సబ్ కలెక్టర్ సూచించారు.ఈ తనిఖీలో డీఆర్ఓ శివరావు,డ్వామా పీడీ బి.రామ్ ప్రసాద్, జెడ్పీ అదనపు సీఈవో మనోజ్ కుమార్, ఎస్‌డీసీ బాలకృష్ణ, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

దేవీపట్నంలో జనసేన విస్తృతంగా ప్రచారం..





గడపగడపకూ జెడ్పీటీసీ అభ్యర్థి చారపు వెంకటరాయుడు.

ఎన్డీఏ కూటమిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి

దేవీపట్నం, అక్టోబర్ 29(మీ వార్త ప్రతినిధి): పోలవరం జిల్లా రంపచోడవరం ఏజెన్సీ పరిధిలోని దేవీపట్నం మండలంలో జెడ్పీటీసీ ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. ఎన్డీఏ కూటమి తరఫున జనసేన పార్టీ జడ్పీటీసీ అభ్యర్థిగా బరిలో నిలిచిన చారపు వెంకటరాయుడు గ్రామాల్లో విస్తృతంగా పర్యటిస్తూ ఓటర్లను కలుస్తున్నారు. ప్రచారంలో భాగంగా చొప్పగొండ, వి. రామన్నపాలెం, డి.ఎన్. పాలెం, పాముగండి పంచాయతీల పరిధిలోని గ్రామాల్లో గడపగడపకూ వెళ్లి తనకు మద్దతు ఇవ్వాలని ప్రజలను అభ్యర్థించారు.జనసేన పార్టీ తరఫున దేవీపట్నం జెడ్పీటీసీ అభ్యర్థిగా తనకు అవకాశం కల్పించారని, ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా ఎన్నికల బరిలో ఉన్న తనను ప్రజలు ఆదరించాలని చారపు వెంకటరాయుడు కోరారు. గ్రామాల్లోని ప్రజలను నేరుగా కలుస్తూ, తన అభ్యర్థిత్వాన్ని వివరిస్తూ ఎన్నికల ప్రచారాన్ని కొనసాగించారు. రానున్న ఎన్నికల్లో తనకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి



చేశారు.అభివృద్ధే విజయానికి పునాది అంటున్న రాయుడు కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందిస్తున్న పాలన తమకు ఎన్నికల్లో మద్దతుగా నిలుస్తాయని చారపు వెంకటరాయుడు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ, జనసేన పార్టీ తరఫున తనకు మద్దతు ఇవ్వాలని కోరుతున్నారు. గ్రామాల్లో ప్రజలతో మమేకమవుతూ, ప్రతి ఓటరును కలిసే లక్ష్యంతో ప్రచారాన్ని ముందుకు తీసుకెళ్తున్నారు.
గడపగడపకూ ప్రచారం.. ఓటర్ల మద్దతుపై ఆశలు
దేవీపట్నం మండలంలోని వివిధ పంచాయతీల్లో సాగుతున్న ప్రచారంలో భాగంగా చారపు వెంకటరాయుడు ఓటర్లను నేరుగా కలుస్తూ తనకు అవకాశం కల్పించాలని కోరుతున్నారు. ఎన్నికల్లో తనకు మద్దతు తెలిపి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. గ్రామాల వారీగా కొనసాగుతున్న ప్రచారంతో దేవీపట్నం మండలంలో జడ్పీటీసీ ఎన్నికల సందడి నెలకొంది.
ఎన్నికల వేళ దేవీపట్నం జడ్పీటీసీ పోరులో అభ్యర్థుల ప్రచార కార్యక్రమాలు కొనసాగుతుండగా, చారపు వెంకటరాయుడు తన ప్రచారాన్ని గ్రామాల స్థాయికి తీసుకెళ్తూ ఓటర్ల మద్దతు కోరుతున్నారు.

ప్రయాణికులకు ఆకలి తీర్చిన వాసవి ఇంజినీరింగ్ కళాశాల, చాంబర్ ఆఫ్ కామర్స్

కృతజ్ఞతలు తెలిపిన ప్రయాణికులు





తాడేపల్లిగూడెం అక్టోబర్ 29 (మీ వార్త ప్రతినిధి) తుఫాన్ ప్రభావంతో తాడేపల్లిగూడెం రైల్వే స్టేషన్ లో నిలిచిపోయిన రైల్వే ప్రయాణికులకు వాసవి ఇంజినీరింగ్ కళాశాల యాజమాన్యం, చాంబర్ ఆఫ్ కామర్స్ సంయుక్తంగా ఆహారం అందించి దాతృత్వం చాటుకున్నారు. గురువారం తెల్లవారుజామున నాలుగు గంటలకు చెన్నై – షాలిమార్ వీక్లీ ఎక్స్ ప్రెస్ రైలు తుఫాన్ నేపథ్యంతో క్లియరెన్స్ లేక సుమారు 5 గంటల పాటు తాడేపల్లిగూడెం రైల్వే స్టేషన్ లో నిలిచిపోయింది. విషయాన్ని రైల్వే జోనల్ వినియోగదారుల సలహా కమిటీ సభ్యులు రవి అగర్వాల్ తెలియజేయడంతో వాసవి ఇంజినీరింగ్ కళాశాల పాలక మండలి అధ్యక్షులు గ్రంధి సత్యనారాయణ, కార్యదర్శి చలంచర్ల సుబ్బారావు స్పందించి ప్రయాణికుల సౌకర్యార్థం ఆహారం ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చారు. ట్రైన్ లో ఉన్న చిన్నారులకు కాచిన పాలు అందించడంతో పాటు, ప్రయాణికులందరికీ టిఫిన్, తాగునీరు ఏర్పాటు చేసి అర్ధాంతరంగా ప్రయాణంలో ఆగిపోయిన ప్రయాణికుల ఆకలి తీర్చారు. తక్కువ సమయంలో స్పందించి ఆహారం, పిల్లలకు పాలు ఏర్పాటు చేసిన వాసవి ఇంజినీరింగ్ కళాశాల యాజమాన్యానికి, తాడేపల్లిగూడెం చాంబర్ ఆఫ్ కామర్స్ కు ప్రయాణికులు కృతజ్ఞతలు తెలియజేశారు.

కూటమి శ్రేణుల గెలుపుకి ప్రతీ కార్యకర్త పనిచేయాలి..

దేవీపట్నం మండలంలో విస్తృత ప్రచారం చేసిన ఎమ్మెల్యే..

ప్రచారంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యేలు..





దేవీపట్నం,అక్టోబర్ 29(తెలుగు రాష్ట్రం ప్రతినిధి): తెలుగుదేశం పార్టీ ప్రవేశ పెట్టిన సంక్షేమ అభివృద్ధి బీజాలు ప్రతీ గృహంలో ఉన్నాయని ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి అన్నారు. దేవీపట్నం మండలంలో ఆమె జనసేన జెడ్పీటీసీ అభ్యర్థి చారపు వెంకట రాయుడు మరియు ఎంపీటీసీ అభ్యర్థుల గెలుపు కొరకు మండల పార్టీ అధ్యక్షులు గోళ్ళ చంటిబాబు ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన ఆమెకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆమె మాజీ ఎమ్మెల్యేలు సీతంశెట్టి వెంకటేశ్వరరావు, చిన్నం బాబురమేష్ ల సౌజన్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రస్తుతం రాష్ట్రాభివృద్ధి కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హయాంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పై వివరించారు. గత సార్వత్రిక ఎన్నికల్లో ఇచ్చిన హామీలు చెప్పాం.చేస్తున్నాం..అనే కోణంలో విస్తృత ప్రచారం చేశారు. ఇంకా చేయాల్సిన హామీలన్నీ క్రమం తప్పకుండా అమలు చేసే సమర్థ ప్రభుత్వం తమదే అన్నారు. స్థానిక ఎన్నికల్లో జెడ్పీటీసీ అభ్యర్థిగా చారపు వెంకట రాయుడిని, ఎంపీటీసీ అభ్యర్థులను ఆశీర్వదించాలని ఓటర్లను అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఎన్నికల పరిశీలకులు కుడుపూడి సత్తిబాబు,సొసైటీ అధ్యక్షులు మాగపు బాబురావు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు మరిసెట్ల వెంకటేశ్వర రావు, ఏఏంసి డైరెక్టర్ జొన్నల రాంబాబు, తెదేపా నాయకులు తైలం గంగాధరం, కీర్తి గంగరాజు, కూటమి శ్రేణులు అధిక సంఖ్యలో కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

టీడీపీ జోరు... జడ్పీటీసీ అభ్యర్థి ప్రభావతి ప్రచారం



కుందుర్పి, అక్టోబర్ 29 ప్రజల ఆదరణే బలం... మండల అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్న టీడీపీ జడ్పీటీసీ అభ్యర్థి శ్రీమతి జి ఎల్ .ప్రభావతి ప్రచారానికి ప్రజల మద్దతు కోరుతూ అడుగులు వేస్తున్నామని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ఆశీస్సులతో కుందుర్పి మండల, టీడీపీ అధ్యక్షులు జి ధనుంజయ ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు, కార్యకర్తల సమిష్టి ప్రయత్నంతో టీడీపీ జడ్పీటీసీ అభ్యర్థి శ్రీమతి జి . ప్రభావతి ఆదరించి గెలిపించాలని కోరారు.

అభివృద్ధిని చూసి ఓటేయండి ఎమ్మెల్యే అమిలినేని.

కళ్యాణదుర్గం, అక్టోబర్ 29 కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమం అభివృద్ధిని రెండు కళ్ళుగా చూసుకుంటూ పాలన సాగిస్తున్నామని,అంతేకాకుండా గతంలో వైసీపీ ప్రభుత్వంలో విద్యార్థులకు జగనన్న గోరుముద్ద, జగనన్న కోడిగుడ్డు, జగనన్న గరిట, అంటూ నానా రకాలుగా ఇబ్బందులు పెట్టి నాణ్యత లేని భోజనాన్ని విద్యార్థులకు ఇచ్చారని నేడు కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఎంతో మంది ఆకలి తీర్చిన డొక్కా సీతమ్మ పేరుతో మధ్యాహ్న భోజనాన్ని సన్నబియ్యంతో అందిస్తూ విద్యకు పెద్దపీట వేయడమే కాకుండా విద్యార్థులు ఎక్కడా కూడా స్కూలుకు దూరం కాకుండా వారిని పాఠశాలకు వచ్చేలా చర్యలు తీసుకుంటున్నారని ఎమ్మెల్యే సురేంద్రబాబు పేర్కొన్నారు. నేడు స్థానిక ఎన్నికల నేపథ్యంలో కళ్యాణదుర్గం మున్సిపాలిటీ పరిధిలోని ముదిగల్లు గ్రామంలో కూటమి మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి బుట్టా లక్ష్మీ తిమ్మరాజు, కౌన్సిలర్ అభ్యర్థులు శైలజ, వెంకటలక్ష్మి గార్ల ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పాల్గొని గ్రామంలోని ఓటర్లను కలసి కూటమి అభ్యర్థులకు ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మాట్లాడుతూ వైసీపీ పాలనలో పాలన గాడి తప్పడమే కాకుండా కనీసం విద్యార్థులకు కూడా ఎలాంటి సౌకర్యాలు కల్పించకుండా విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేశారని చివరికి పిల్లలు తినే భోజనం పేరు కూడా జగనన్న గోరుముద్ద, జగనన్న గుడ్డు, జగనన్న గరిట, జగనన్న చిక్కి అంటూ నాసిరకమైన భోజనాన్ని అందించడంతోపాటు పిల్లలను విద్యకు దూరం చేశారని ఎద్దేవా చేశారు.
అంతేకాకుండా కూటమి ప్రభుత్వంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రతిష్టాత్మకంగా విద్యకు ప్రధాన్యత ఇస్తూ వారి భవిష్యత్తును తీర్చిదిద్దే విధంగా ముందుకు సాగుతున్నారని,మున్సిపాలిటీ అభివృద్ధి చెందాలంటే కూటమి అభ్యర్థులకు ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని తద్వారా మున్సిపాలిటీలో మరింత మెరుగైన సేవలు అందించేందుకు వీలు కలుగుతుందని ఓటర్లను అభ్యర్థించారు





పోలీస్ శాఖకు బెరాకా మినిస్ట్రీస్ సౌండ్ సిస్టం బాక్సుల అందజేత

పోలీస్ శాఖకు బెరాకా మినిస్ట్రీస్ చేయూత

మచిలీపట్నం అక్టోబర్ 29(మీ వార్త ప్రతినిధి)
శాంతిభద్రతల పరిరక్షణకు మూడు మినీ సౌండ్ సిస్టం బాక్సుల అందజేత

మచిలీపట్నం:
సమాజ శ్రేయస్సు, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖకు సహకరించాలనే ఉద్దేశంతో బెరాకా మినిస్ట్రీస్ ప్రతినిధులు ముందుకు వచ్చారు.
మచిలీపట్నంలోని ఆర్.పేట, మచిలీపట్నం, బందరు తాలూకా పోలీస్ స్టేషన్లకు అవసరమైన మూడు మినీ సౌండ్ సిస్టం బాక్సులను ఆర్.పేట సీఐ ఏసుబాబుకు బెరాకా మినిస్ట్రీస్ ప్రతినిధులు అందజేశారు.
రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజలకు అవసరమైన సమాచారాన్ని చేరవేయడం, పోలీస్ శాఖ నిర్వహించే వివిధ కార్యక్రమాల్లో ఈ సౌండ్ సిస్టం బాక్సులు ఉపయోగపడనున్నాయి. పోలీస్ శాఖకు అవసరమైన పరికరాలను అందజేస్తూ సామాజిక బాధ్యతను చాటుకున్న బెరాకా మినిస్ట్రీస్ ప్రతినిధులను సీఐ ఏసుబాబు అభినందించారు.
ఈ సందర్భంగా ఆర్.పేట సీఐ ఏసుబాబు మాట్లాడుతూ.. సమాజ సేవలో ముందుండే బెరాకా మినిస్ట్రీస్ పోలీస్ శాఖకు ఎంతో ఉపయోగకరమైన మినీ సౌండ్ సిస్టం బాక్సులను అందజేయడం అభినందనీయమన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీస్ శాఖ చేపట్టే కార్యక్రమాలకు ఈ పరికరాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు.



పోలీస్ శాఖకు సహకారం అందించిన బెరాకా మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు కిరణ్ పాల్‌కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. బెరాకా మినిస్ట్రీస్ ప్రతినిధులు మాట్లాడుతూ.. సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం కృషి చేస్తూ, శాంతిభద్రతల పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్న పోలీస్ శాఖకు తమ సంస్థ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పేర్కొన్నారు.సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాల్లో భాగస్వాములవుతూ, పోలీస్ శాఖకు అవసరమైన ఉపయోగకరమైన వస్తువులను అందించేందుకు తమ వంతు సహకారం అందిస్తామని వెల్లడించారు. ముఖ్యంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో పోలీస్ శాఖకు ఈ మినీ సౌండ్ సిస్టం బాక్సులు ఉపయోగపడతాయని సీఐ ఏసుబాబు పేర్కొన్నారు. సమాజంలో శాంతియుత వాతావరణం నెలకొనేలా పోలీస్ శాఖకు సహకరించడం అభినందనీయమని తెలిపారు. సామాజిక సేవలో భాగంగా పోలీస్ శాఖకు అవసరమైన పరికరాలను అందజేసిన బెరాకా మినిస్ట్రీస్ సేవా దృక్పథం పలువురి ప్రశంసలు అందుకుంది. ఈ సేవా కార్యక్రమం లో సీఐ ఏసుబాబు తో పాటు బెరాకా మినిస్ట్రీస్ ప్రతినిధులు శ్రీమతి కాగిత రమాదేవి, అడపా గణేష్, భార్గవి తదితరులు పాల్గొన్నారు

పాసర్లపూడి లంక సొసైటీ డైరెక్టర్ పై దాడి

మామిడికుదురు అక్టోబర్ 29 (మీ వార్త విలేఖరి) పాశర్లపూడి లంక సొసైటీ డైరెక్టర్లు ఇంజే నాగేశ్వరరావు తన స్థానంలో తుఫాన్ కి పడిపోయిన కొబ్బరి ఆకులు పోగుచేస్తూడగా ఇంజే రాజేష్, ఇంజే రత్నంరాజు కర్రలతో కొట్టి పడేశారు.అక్కడ చూసిన వాళ్లు తన కుమారుడు కి ఫోన్ చేయగా తన కుమారుడు వచ్చి గవర్నమెంట్ ఆసుపత్రిలో తీసుకెళ్లి వైద్యం చేయించి ఇంటికి తీసుకొచ్చాడు. నాగేశ్వరావు తన స్థలంలోకి వెళ్ళటానికి దారి లేదని తమ ఉమ్మడి భూమి నుండి దారి కోసం రాజు పై కోర్టులో కేసు నడుస్తుండగా వచ్చేనెల 11వ తారీఖున వాయిదా, కోర్టులో కేసు వేసినందుకు కోపంతో రగిలిపోతూ నాగేశ్వరావుపై దాడి చేశారు. గతంలో అనేకసార్లు రత్నం రాజు మద్యం సేవించి అనేకసార్లు ఇంటి మీదకి గొడవకు చేసాడు ఈరోజు రత్నం రాజు, తన కుమారుడు రాజేష్ నాగేశ్వరావుని చంపడానికి ప్రయత్నం చేశారు.



ఒకే రోజు పరీక్షలా...

హైదరాబాద్ : తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆధ్వర్యంలో రోడ్లు మరియు భవనాల శాఖలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పరీక్షల తేదీలు, అలాగే స్టాఫ్ సెలక్షన్ కమిషన్ నిర్వహించే జూనియర్ ఇంజనీర్ పరీక్షల తేదీలు ఒకే రోజు రావడంతో అభ్యర్థుల నుంచి పెద్ద ఎత్తున విజ్ఞప్తులు అందాయి. నవంబర్ 6, 7 తేదీల్లో జరగాల్సిన టీజీపీఎస్సీ ఏఈ పరీక్ష తేదీలు, నవంబర్ 2 నుంచి 6 వరకు షెడ్యూల్ చేయబడిన ఎస్సెస్సీ జూనియర్ ఇంజనీర్ పరీక్ష తేదీలతో క్లాష్ అవుతున్నట్లు అభ్యర్థులు కమిషన్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమస్యను తీవ్రంగా పరిగణించిన టీజీపీఎస్సీ చైర్మన్ బుర్రా వెంకటేశం, ఎస్సెస్సీ చైర్మన్‌తో స్వయంగా మాట్లాడి అభ్యర్థుల ఇబ్బందిని పరిష్కరించేందుకు చొరవ చూపారు.ఈ పరీక్షల క్లాష్‌ను పరిష్కరించే క్రమంలో, ఎస్సెస్సీ జూనియర్ ఇంజనీర్ పరీక్ష తేదీ నవంబర్ 6, 2026గా కేటాయించబడి, టీజీపీఎస్సీ ఏఈ పరీక్ష కూడా అదే రోజు రావడం వల్ల నష్టపోతున్న అభ్యర్థుల కోసం ప్రత్యేక వెసులుబాటు కల్పించారు. నవంబర్ 6వ తేదీన ఎస్సెస్సీ జూనియర్ ఇంజనీర్ (సివిల్) పరీక్షను కలిగి ఉండి, టీజీపీఎస్సీ ఏఈ (సివిల్) పరీక్షకు కూడా దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు కొన్ని నిర్దిష్ట పత్రాలను సమర్పించాల్సి ఉంటుంది. అభ్యర్థులు తమ ఎస్సెస్సీ జెఈ హాల్ టికెట్ కాపీ (నవంబర్ 6 తేదీ ఉన్నది), టీజీపీఎస్సీ ఏఈ నోటిఫికేషన్ అప్లికేషన్ కాపీ మరియు టీజీపీఎస్సీ వన్ టైమ్ రిజిస్ట్రేషన్ ఐడీలను సమర్పించాలని కమిషన్ స్పష్టం చేసింది.ఈ పత్రాలను అక్టోబర్ 30, 2026 సాయంత్రం 5 గంటలలోపు టీజీపీఎస్సీ ఆఫీస్‌లోని హెల్ప్ డెస్క్ ద్వారా లేదా ఫ్లవశ్రీజూటవబఎఏబిణజూబఱ.ణనీల.తిని మెయిల్ ఐడీకి పంపాలని సూచించారు. అభ్యర్థులు ఏ ఒక్కరు కూడా మంచి అవకాశాన్ని కోల్పోకూడదనే ఉద్దేశంతో పరిశీలన తర్వాత సాధ్యమైనంత వరకు నవంబర్ 7, 2026న టీజీపీఎస్సీ ఏఈ పరీక్షను రాయడానికి తగిన ఏర్పాట్లు చేయనున్నట్లు కమిషన్ అధికారికంగా వెల్లడించింది.

టి వృథాపై ఫిర్యాదు చేయండి

-మొదటిపేజీ తరువాయి

ప్రజల్లో అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని అధికారులు తెలిపారు. నగరంలో ఎక్కడైనా నీటి వృథా కనిపిస్తే పౌరులు 'పానీ' యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు. ఇందుకోసం నీటి వృథాకు సంబంధించిన ఫొటోలు, వీడియోలను యాప్‌లో అప్‌లోడ్ చేసే అవకాశం కల్పించారు. ఫిర్యాదులను పరిశీలించి నిబంధనల

మీ ఓటే నా బలం - ఒక్క ఓటుతో సమస్యలు పరిష్కారం



ఎంపీటీసీ అభ్యర్థి సాంబశివ శంకర్రావు

పెంటపాడు అక్టోబర్ 29 (మీ వార్త ప్రతినిధి) మీ ఓటే నా బలం– మీరు వేసే ఒక్క ఓటే పెంటపాడు సమస్యలకు పరిష్కారం అని పెంటపాడు–3 ఎంపీటీసీ (టీడీపీ) కూటమి అభ్యర్థి చీపురుపల్లి సాంబశివ శంకర్రావు అన్నారు. పెంటపాడు లోని 11వ వార్డు నుండి 16వ వార్డు లలోని ప్రజలను సాంబశివరావు టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులతో కలిసి సైకిల్ గుర్తుపై ఓటు వేసి గ్రామాభివృద్ధికి తోడ్పడాలని ప్రజలను ఆయన అభ్యర్థించారు. గ్రామం అభివృద్ధి చెందాలంటే కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ కూటమిని గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పెంటపాడు గ్రామంలో దీర్ఘకాలంగా ఉన్న ఇళ్ల స్థలాల సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. గ్రామంలో తాగునీరు మరియు డ్రైనేజీ సమస్య తీవ్రస్థాయిలో ఉందని, దానిని అధిగమించేందుకు కృషి చేస్తానని అన్నారు. ప్రజలందరూ విజ్ఞతతో ఆలోచించి సైకిల్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

జలమయమైన కాలనీల్లో నీటిని తొలగించిన టీడీపీ నేత గొర్రెల శ్రీధర్

తాడేపల్లిగూడెం అక్టోబర్ 29 (మీ వార్త ప్రతినిధి)
తాడేపల్లిగూడెం అర్నాబ్ తుఫాన్ కారణంగా కురిసిన భారీ వర్షాలకు తాడేపల్లిగూడెం పట్టణంలోని 17వ వార్డు, 19వ వార్డులలోని కొన్ని కాలనీల్లో రోడ్లు నీట మునిగి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.ఈ నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, తాడేపల్లిగూడెం పట్టణ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గొర్రెల శ్రీధర్ తన సొంత నిధులతో జేసీబీని ఏర్పాటు చేసి, స్వయంగా దగ్గరుండి గాడులు త్రవ్వించి రోడ్లలో నిలిచిన నీటిని బయటకు పోయేలా చేశారు. దీంతో ప్రజలకు ఇబ్బందులు తొలగిపోయాయి. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు శ్రీధర్ కు కృతజ్ఞతలు తెలిపి హర్షం వ్యక్తం చేశారు. ఆయనతో పాటు 19వ వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బోజంకి శ్రీనివాస్ పాల్గొన్నారు.



ఎమ్మెల్యే బొలిశెట్టి చేతుల మీదుగా బి ఫారం అందుకున్న ఆకుతీగపాడు ఎంపీటీసీ అభ్యర్థిని ఎల్ డి భవానీ

తాడేపల్లిగూడెం అక్టోబర్ 29 (మీ వార్త ప్రతినిధి) మండలం లోని ఆకుతీగపాడు ఎంపీటీసీ అభ్యర్థిని కిలపర్తి లక్ష్మీ దుర్గా భవానీ గురువారం తాడేపల్లిగూడెం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ చేతుల మీదుగా బుధవారం జనసేన పార్టీ బీఫామ్ అందుకున్నారు. ఈ సందర్భంగా ఎంపిటిసి అభ్యర్థిని గెలిపించి తీసుకురావాలని నాయకులకు ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు జనసేన పార్టీ పెంటపాడు మండలం అధ్యక్షుడు పుల్లా బాబీ, మైలవరపు పెదబాబు, కొణతాల వెంకట్రావు, బుద్ధన ధనరాజు, మొఖమాట్ల సూరిబాబు, ఆకుల నాని పాల్గొన్నారు.



మున్సిపల్ ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీ వర్గాలకు తగిన ప్రాధాన్యత కల్పించాలి

కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మకు సింగం జగపతి రామయ్య విజ్ఞప్తి



తాడేపల్లిగూడెం అక్టోబర్ 29 (మీ వార్త ప్రతినిధి) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రానున్న మున్సిపల్ ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాలకు తగిన గుర్తింపు, ప్రాధాన్యత కల్పించాలని కోరుతూ బీజేపీ నాయకులు కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు. బీజేపీ జిల్లా అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవితో కలిసి, బీజేపీ రాష్ట్ర ఎస్టీ మోర్చా ఉపాధ్యక్షులు, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు సింగం జగపతి రామయ్య కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రికి పుష్పగుచ్ఛం అందజేసి, రానున్న మున్సిపల్ ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాలకు తగిన రాజకీయ ప్రాతినిధ్యం కల్పించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సమాజంలోని అణగారిన వర్గాలకు రాజకీయాల్లో సముచిత స్థానం కల్పించడం ద్వారా వారి అభివృద్ధికి మరింత దోహదపడుతుందని వారు కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ రానున్న మున్సిపల్ ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాలకు తగిన ప్రాధాన్యత కల్పించేలా భారతీయ జనతా పార్టీ కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. అన్ని వర్గాలకు సముచిత గుర్తింపు లభించేలా పార్టీ పరంగా కృషి చేస్తామని తెలిపారు. సానుకూలంగా స్పందించి హామీ ఇచ్చిన కేంద్ర మంత్రికి సింగం జగపతి రామయ్య కృతజ్ఞతలు తెలిపారు.

అర్నబ్ తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న పంటలను పరిశీలించిన వలవల బాబ్జి




తాడేపల్లిగూడెం అక్టోబర్ 29 (మీ వార్త ప్రతినిధి) తాడేపల్లిగూడెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు చైర్మన్ వలవల మల్లికార్జునరావు అలియాస్ బాబ్జి అర్నబ్ తుపాను ప్రభావంతో కురిసిన వర్షాలకు నష్టపోయిన పంట పొలాలను క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించారు.బుధవారం పెంటపాడు మండలం కే. పెంటపాడు, మౌంజిపాడు, యానాలపల్లి, ఉమామహేశ్వరపురం గ్రామాల్లో తీవ్రంగా నష్టపోయిన పంట పొలాలను విస్తృతంగా పర్యటించారు. ఈ కార్యక్రమంలో ఆకాశపు స్వామి, పాతూరి రాంప్రసాద్ చౌదరి, నేక్కలపూడి వీర్రాజు, కుదుళ్ల చంద్రశేఖర్, పాశం రమణ, ముప్పిడి రమేష్, శ్రీరామ్మూర్తి మరియు గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

‘కల్ట్’ రిలీజ్ ట్రైలర్.. రక్తపాతం, భయంకరమైన హత్యలతో విశ్వక్ సేన్ విశ్వరూపం!



జబర్దస్త్ । టాలీవుడ్ నటుడు విశ్వక్ సేన్ మరోసారి దర్శకుడిగా తన సత్తా చాటేందుకు సిద్ధమయ్యారు. ఆయన దర్శకత్వంలో తెరకెక్కిన తాజా చిత్రం ‘కల్ట్’ ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమైంది. భారతీయ సినిమాలో తొలి స్లాషర్ చిత్రంగా ప్రచారం పొందుతున్న ఈ సినిమాకు ‘ఏ’ సర్టిఫికెట్ లభించింది. థియేటర్లలో విడుదలకు కొన్ని గంటల ముందు చిత్రబృందం రిలీజ్ ట్రైలర్‌ను విడుదల చేసింది. కత్తిపోట్లు, కోతలు, భయపెట్టే సన్నివేశాలతో నిండిన ఈ ట్రైలర్ సినిమాపై ఆసక్తిని పెంచుతోంది. ఇప్పటికే విడుదలైన తొలి ట్రైలర్‌లో సినిమా నేపథ్యాన్ని పరిచయం చేస్తూ, ఓ పార్టీలో జరిగే హింసాత్మక ఘటనల గురించి చూపించారు. తాజాగా వచ్చిన రిలీజ్ ట్రైలర్‌లో మాత్రం విశ్వక్ సేన్ పోషించిన డీఎస్పీ సంకల్ప్ నాయక్ పాత్రకు ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చారు. గోవాలో స్థానికులు స్థానికేతరులను, ముఖ్యంగా తెలుగు వారిని ఇబ్బందులకు గురిచేయడాన్ని సంకల్ప్ సహించడు. వారిని రక్షించాలనే ఉద్దేశంతో గోవాకు వెళ్లిన అతడి చుట్టూ కథ తిరుగుతుంది. ట్రైలర్ చివర్లో పార్టీలో అతడు సాగించే హత్యాకాండను చూపించారు. యాక్షన్‌తో పాటు స్లాషర్ తరహా సన్నివేశాలు ట్రైలర్‌లో ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. సంకల్ప్ నాయక్ పాత్రలో విశ్వక్ సేన్ దూకుడు, క్రూరత్వం స్పష్టంగా కనిపిస్తున్నాయి. పాత్రకు తగ్గట్టుగా ఆయన ఆగ్రహభరితమైన నటన ఆకట్టుకుంటోంది. హింసాత్మక సన్నివేశాలను కూడా ప్రత్యేకమైన శైలిలో, కొంత కార్టూన్ తరహా రూపంలో తెరకెక్కించడంతో సినిమాపై ఆసక్తి పెరిగింది. ఈ చిత్రంలో మురళీ శర్మ రాజకీయ నాయకుడిగా, శ్రీకాంత్ అయ్యంగార్ సీనియర్ పోలీసు అధికారిగా నటిస్తున్నారు. గాయత్రి భరద్వాజ్, తారక్ పొన్నప్ప తదితరులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. తారక్ సినిమాస్ పతాకంపై సందీప్ కకరాల ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. రవి బస్రూర్ సంగీతాన్ని అందించగా, తరుణ్ భాస్కర్ సంభాషణలు రాశారు. విడుదల ట్రైలర్‌లో కనిపిస్తున్న రక్తపాతం, వేగవంతమైన యాక్షన్ సన్నివేశాలు సినిమాపై అంచనాలను పెంచుతున్నాయి. మరి ‘కల్ట్’ ప్రేక్షకులను ఏ మేరకు ఆకట్టుకుంటుందో చూడాలి.



అది సీక్వెల్ కాదు, అక్కడితోనే క్లోజ్.. ధనుష్ ‘ఓం’ సినిమాపై క్లారిటీ ఇచ్చిన డైరెక్టర్!

కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ హీరోగా, టాలెంటెడ్ డైరెక్టర్ రాజ్ కుమార్ పెరియసామి దర్శకత్వంలో తెరకెక్కుతున్న హై-వోల్టేజ్ యాక్షన్ థ్రిల్లర్ ‘ఓం -- చాప్టర్ 1 ‘అమరన్’ వంటి బ్లాక్‌బస్టర్ విజయం తర్వాత రాజ్ కుమార్ పెరియసామి తెరకెక్కిస్తుండటంతో ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. తాజాగా ఈ చిత్రానికి సంబంధించి దర్శకుడు రాజ్ కుమార్ పెరియసామి వెల్లడించిన ఆసక్తికరమైన విషయాలు సినిమాపై మరింత హైప్‌ను పెంచుతున్నాయి. ‘ఓం’ చాప్టర్ 1, చాప్టర్ 2 సినిమాల మధ్య ఎలాంటి సంబంధం లేదని దర్శకుడు స్పష్టం చేశారు. ఈ సినిమా టైటిల్‌లో ‘చాప్టర్ 1’ అని ఉన్నప్పటికీ, ఇది రెండు భాగాలుగా కొనసాగే సీక్వెల్ కాదని, మొదటి భాగంతోనే ఈ కథ పూర్తిగా ముగిసిపోతుందని ఆయన వెల్లడించారు. అలాగే తాము ఈ చిత్రాన్ని కేవలం ఒక భాషలో మాత్రమే కాకుండా, ద్విభాషా చిత్రంగా ప్లాన్ చేయనప్పటికీ.. తమిళ మరియు తెలుగు ప్రేక్షకులు ఇద్దరూ దీన్ని తమ సొంత ప్లేట్ సినిమా అనే అనుభూతిని పొందుతారని ధీమా వ్యక్తం చేశారు. ఈ చిత్రంలో నటీనటుల పాత్రలు అంత్యంత ప్రత్యేకంగా ఉంటాయని దర్శకుడు తెలిపారు. ముఖ్యంగా నేచురల్ బ్యూటీ సాయి పల్లవి (ఏఎస్‌పీ నిత్యా రెడ్డి పాత్రలో) మరియు టాలెంటెడ్ యంగ్ హీరోయిన్ శ్రీలీల ఇద్దరి పాత్రలు వారి ఇప్పటివరకు చేసిన సినిమాలకు, వారి కంఫర్ట్ జోన్‌కు పూర్తిగా భిన్నంగా, అవుట్ అండ్ అవుట్ కొత్తగా ఉంటాయని పేర్కొన్నారు. ఈ భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో ధనుష్‌తో పాటు మలయాళ మెగాస్టార్ మమ్ముట్టి, దిగ్గజ నటుడు నసీరుద్దీన్ షా వంటి ప్రముఖులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. వండర్‌బార్ ఫిలింస్ మరియు ఆర్‌టేక్ స్టూడియోస్ పతాకాలపై అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి సాయి అభ్యంకర్ సంగీతం అందిస్తున్నారు. అన్ని హంగులను పూర్తి చేసుకుని ప్రపంచవ్యాప్తంగా నవంబర్ 20న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది.

‘ఆ సీన్లు నాకూ నచ్చలేదు’.. పెద్ది సినిమాపై జాన్వీ తీవ్ర వ్యాఖ్యలు!



టాలీవుడ్ హీరో రామ్ చరణ్, దర్శకుడు బుచ్చిబాబు సానా కాంబినేషన్‌లో తెరకెక్కిన చిత్రం ‘పెద్ది’. ఈ సినిమాలో హీరోయిన్‌గా నటించిన జాన్వీ కపూర్ పాత్రపై గతంలో పలు విమర్శలు వచ్చాయి. ముఖ్యంగా సినిమాలో మహిళలను చూపించిన తీరుపై సోషల్ మీడియాలో చర్చ నడిచింది. ఈ నేపథ్యంలో జాన్వీ కపూర్ ఈ వివాదంపై స్పందించారు. తాజాగా ‘కాఫీ విత్ కరణ్’ షోలో మాట్లాడిన ఆమె.. సినిమాలో తన రోల్, మహిళలను చూపించిన విధానంపై వచ్చిన విమర్శలు నిజమేనని ఓపెన్‌గా ఒప్పేసుకున్నారు. ‘పెద్ది మూవీ చిత్రీకరణ సమయంలోనే కొన్ని సన్నివేశాల విషయంలో అసౌకర్యంగా అనిపించింది. వాటిపై మరింత గట్టిగా నా అభిప్రాయాన్ని వ్యక్తం చేసి ఉండాల్సింది. కొన్ని సన్నివేశాల విషయంలో మరింత బలంగా మాట్లాడాల్సింది. కొన్ని సీన్లు నాకూ నచ్చలేదు. భవిష్యత్తులో ఇలాంటి పొరపాట్లు మళ్లీమళ్లీ జరగకుండా చూసుకోవడమే నాకున్న ఏకైక మార్గం. దీని గురించి ఇప్పటివరకూ నేను స్పందించకపోవడానికి కారణం ఏంటంటే.. ఆ సినిమా కోసం చాలా మంది కష్టపడ్డారు. అందుకే మౌనంగా ఉన్నాను’ అని తెలిపారు. పెద్ది థియేటర్లలో విడుదలైన తర్వాత జాన్వీ పాత్రపై, ముఖ్యంగా కొన్ని సన్నివేశాలపై ప్రేక్షకుల నుంచి అప్పట్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. మహిళలను కొన్ని సీన్లలో చూపించే విధానంపై సోషల్ మీడియాలో నెటిజన్లు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విమర్శలపై దర్శకుడు బుచ్చిబాబు సైతం గతంలో స్పందించారు. ఆ తర్వాత వెంటనే స్పందించి వివాదాస్పద సన్నివేశాలను సినిమా నుంచి తొలగించారు.